Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 159 Issue No : 159 | మంగళవారం Tuesday | సెప్టెంబర్ 29, 2026 29 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## ఓ ప్రజాస్వామ్యమా...

# ఎక్కడున్నావే నీవు..!

(రామమోహన్ రెడ్డి)

» ఓ నిండు ప్రాణం పోయింది.. » ఇంకో ప్రాణం పోయాక ఇలానే అంటుంటే.. » మరో ప్రాణం పోతుందని కొట్టుకుంటుంది.. » తప్పెవరిది...ఒప్పెవరిది.. » ఉద్యోగం లేకపోతే, ఇవ్వకపోతే ఓ ఉద్యమం.. » ఉద్యోగం వచ్చాక హక్కుల కోసం మరో ఉద్యమం.. » జీతాలు ఇవ్వలేదని ఒక ఉద్యమం.. » ఇచ్చే జీతాలు చాల లేదని ఒక ఉద్యమం. » ఏది చూసినా..ఎటు చూసినా ఉద్యమమే ఆయుధం అవుతుంటే.. » ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండే దెందుకు.. » ఈ పాలకులు పాలించే దెందుకు.. » అధికారం కోసం ఇన్ని చేస్తూ.. » అధికారం పోతే అడ్డంగా రోడ్డెక్కుతూ ఉంటుంటే.. - అధికారం ఉంటే ఒక మాట..పోతే మరో మాట.. » ప్రజలు,ప్రజాస్వామ్యం అన్నది పాసుపోని కబుర్లేనా.. » మారాల్సింది ప్రజలా పాలకులా.. » అసలు ఉద్యమాలకు అధ్యులెవరు.. » ఈ పాలకులు కాదా... ఈ పాలకులు తీరు కాదా.. » ఓ ప్రజాస్వామ్యమా ఏమిటే ఈ ప్రాణాలతో చెలగాటం.. » అధికారం కోసం ఇంకెన్ని అబద్ధాలు చెప్పాలో. » ఏమిటీ దౌర్భాగ్యం...ఎందుకింత దుర్మార్గం..

2 లో

"ప్రజలు,ప్రజాస్వామ్యం పాలకులు , పాలించే ప్రభుత్వం,ప్రభుత్వ పథకాలు,పేద ప్రజల సంక్షేమం, పెద్ద పెద్ద అభివృద్ధి కార్యక్రమాలు,లక్షల కోట్ల పెట్టుబడులు వేలకోట్ల ఉద్యోగాలు ,నిరుపేదలు లేని రాష్ట్రం,నిరుద్యోగం లేని సమాజం కోసమే రాజకీయ పార్టీల పోరాటం,ఆరాటం అంతిమంగా అన్ని రంగాలు అభివృద్ధి చెంది అత్యుత్తమ ఫలితాలు అందరికీ అందేలా చూడడమే ప్రథమ కర్తవ్యం."

## 2029 లోగా ప్రతి గడపకు


# తాగునీటి కనెక్షన్

» ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్

తాడేపల్లి, ప్రజాభూమి ప్రతినిధి : 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్, భూగర్భ డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ పూర్తి చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ తెలిపారు. ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలోని శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించిన 'మన ఇల్లు--మన లోకేష్' కార్యక్రమంలో మూడో విడతగా 372 మందికి శాశ్వత పట్టాలు, పీఎంఏవై మంజూరు

- మిగతా 2లో..





# మరో వాయుగుండం

» ఎపిలో వర్షాలు..!

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడింది. మయన్మార్-అండమాన్ ప్రాంతాల మధ్య ఈ వాయుగుండం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది.

2 పేజీలో..

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల

# సంచారం..

అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్

» చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం » ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన » పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం » మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు జిల్లా : చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవా లని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

మిగతా 2లో..



## జగన్ పాలనలో బీసీలకు

# ద్రోహం

మంత్రి కొల్లు రవీంద్ర

- జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన
- 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ
- బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి
- కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి

లోపల పేజీలో

## నేపాల్‌లో

# కుంభవృష్టి..

» మూడు రోజుల్లో 24 మంది మృతి

» 15 మంది ఆచూకీ గల్లంతు



నేపాల్ : నేపాల్‌లో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి వానలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తింది. కొండచరియలు విరిగిపడి, నదులు ఉగ్రరూపం దాల్చడంతో దేశం అతలాకుతలమవుతోంది. మూడు రోజుల్లోనే జల ప్రళయానికి 24 మంది మృతి చెందారు. మరో 15 మందికి పైగా ఆచూకీ గల్లంతైంది. నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా కాళీ, గండకి, నారాయణి, టినౌ, సున్ కోషి, మహాకాళి నదులు ప్రమాద హెచ్చరిక స్థాయిని మించి ఉరకలెత్తుతున్నాయి.

2 పేజీలో..



ప్రజాభూమి
మంగళవారం, సెప్టెంబర్ 29, 2026 

# ఓ ప్రజాస్వామ్యమా..ఎక్కడున్నావే నీవు...!

అందుకోసం అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నామని చెప్పడం. అధికారం ఉన్నప్పుడు ఒకలా అది పోతే ఇంకోలా నరం లేని నాలుక ఎటు పడితే అలా మాట్లాడడం మళ్ళీ ప్రజాస్వామ్యం మంటూ పోసుపోనీ కబుర్లు చెప్పడం పరిపాటిగా మారిన ఈ స్వతంత్ర భారతావనిలో పేదవాడు పెదవానిగానే ఉంటున్నాడు... పెద్ద వాడు మరింత పెద్దవాడు అవుతూనే ఉన్నాడు. ఇది ఈ దేశ ,రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రజాస్వామ్యం, పాలకులు పాలించే తీరు,ప్రజలు పొందుతున్న పలితాలు. వెరసి పుటుక్కున పోతున్న ప్రాణాలు. ఇది ప్రస్తుతం నిత్యం జరుగుతున్న తంతు. ఎలా, ఎందుకు,ఏమిటీ ఇలా జరుగుతుందని ఆలోచిస్తే ప్రజాస్వామ్యం పక్కున నవ్వుతూ ముక్కున వేలేసుకోక తప్పదన్న వాదం వినిపిస్తోంది. ఎందుకయ్యా ఇలా చెప్పాల్సిన పరిస్థితి దాపురించిందంటే ప్రజల కోసం పనిచేసే ప్రభువులు తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని చెప్పాలి. ఇలాంటి నిర్ణయాల వల్ల ఈ రోజు ఓ నిండు ప్రాణం పోయింది. మరో ప్రాణం పోతుందని కొట్టుకుంటుంది ఇందులో ఒకరిది తన ప్రమేయం లేకుండానే జరిగిపోయింది. మరొకరిది తెలిసి కూడా అలా ప్రవర్తించడం అన్నది సరైన పద్ధతి కాదనేది యదార్థం. కానీ ఇవన్నీ కూడా సమాజాన్ని ఎంతో కొంత ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఇలా జరగడం అన్నది కూడా ఈ స్వతంత్ర భారతావనిలోనే. ఏ దేశం లో కూడా ఇలాంటి పరిస్థితి దాపురించిన ఉదంతాలు లేవని ఉన్నా కూడా అతి తక్కువ అది కూడా తమ జాతి ప్రయోజనాల కోసమే అన్నది జగమెరిగిన సత్యం. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే ఆదివారం విజయవాడ గాంధీ చౌక్ వద్ద జరుగుతున్న గ్రామ వార్డు సచివాలయా ఉద్యోగుల నిరసన కార్యక్రమాన్ని క్రమబద్ధీకరణ చేసేందుకు తమ విధులలో బాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ నున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అలీ అక్కడికి చేరుకుని నిరసన కారులను అదుపు చేసే క్రమంలో విధి ఆడిన వింత నాటకం లో ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన పలితం లేకపోయింది. అంటే ఇక్కడ ఆయన మరణం యాదృచ్ఛికం అనుకోవాలా నిరసన కారులకు పోలీసులకు మధ్య జరిగిన తోపులాట అనుకోవాలా అనేది కూడా ఆలోచించ తగ్గ విషయమే. యాదృచ్ఛికం అనుకుంటే నిర్మానుష ప్రదేశం లో జరిగినది కాదు. ఒక వేళ ఆందోళన కారులే కారణమా అని నిందించ లేని పరిస్థితి. కానీ సర్కిల్ ఇన్స్పెక్టర్ అలీ మరణం గుండె పోటు. గుండె విపరీతైన ఒత్తిడి కి గురయ్యితేనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. అయితే ఇక్కడ ఉద్యోగులు వారి హక్కుల కోసం ఆరాటంతో నిరసన ,ఆ నిరసన కార్యక్రమాన్ని క్రమబద్ధీకరణ చేసేందుకు పోలీసులు వారిని అదుపు చేయడం ఇదంతా శాంతియుత వాతావరణం కాదుగా. కాబట్టి ఇందులో ఎవరి ప్రమేయం లేకుండానే సహజంగానే ఇరువురు వ్యక్తుల మధ్య తోపులాట జరిగినప్పుడు ఒకరిపై మరొకరికి ఒత్తిడి పెరుగుతుంది. సాధారణంగా నే ఇటీవల కాలంలో ఖాకీలకు కంటి మీద నిద్ర లేని రాత్రులు ఉన్నాయి. వాటితో పాటు ఎన్నో సవాళ్లతో కూడుకున్న కేసులు ఉన్నాయి. వెరసి శ్రమ,ఒత్తిడి,అలసట చెంది తీరిక లేకుండా ఇలాంటి ఉద్యమ కారులను అదుపు చేయడం లో తెలియని అపశృతి చోటుచేసుకున్న ఊపిరి ఆగిపోయే ప్రమాదం లేకపోలేదు. ఇక గత రెండు రోజుల క్రితం జరిగిన వైసీపీ నేత కాకుమాను రాజశేఖర్ మృతికి కూడా ఉద్యమమే అన్న పరోక్ష ఆరోపణలు వైసీపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. డిఎస్సీ ఎంపిక లో శాప్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమం లో వైసీపీ నేతలు పోలీసుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకోవడం చూసాం. అయితే ఆ కార్యక్రమం లో దివంగత కాకుమాను రాజశేఖర్ రెండు మూడు సార్లు అక్కడ జరిగిన తోపులాటలో కింద పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ఇవన్నీ కూడా ఒకరికొకరు కావాలనే చేసుకున్న పనులు కాకపోయినా అధికార ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ఉనికి కోసం ఏ పార్టీ అయినప్పటికీ అధికారంలో ఉండే ప్రతిపక్షం పై బురద జల్లడం,అదే ప్రతిపక్షం అధికారం లోకి వస్తూనే అప్పటి వరకు అధికారంలో ఉన్న వారు ప్రతిపక్షం లో ఉండి బురద జల్లుతూ ప్రజలను రెచ్చగొట్టడం అనేది నేటి రాజకీయ నాయకులకు ఒక విధానపరమైన అంశంగా ఎంచుకున్న మాట వాస్తవమే. ఇలాంటి పరిస్థితులలో నాడు నేడు సంఘర్షణకు లోనయ్యేది అటు అధికార యంత్రాంగం ఇటు ప్రజలే అన్నది యదార్థం. కానీ ప్రజలు ఆశా పరులు,బలహీనులు కాబట్టి ప్రభుత్వం అన్న ముసుగులో రాజకీయ నాయకులు ఆడే క్రీడలో బలిపశువులు కాక తప్పడం లేదు. ఇలా పోతే ఈ ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని అనారోగ్యం కారణంగా ఆసుపత్రి లో చేరిన న్యాయవాది రజనీ విషయం లో ఒకింత ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. కారణం ఆమె ఈ ఉద్యమ కార్యక్రమంకు ముందే గుండె కి సంబంధించినవి చికిత్స చేయించుకున్నట్లు ఆమె చెప్పుకొస్తుంది. మరి అలాంటి సందర్భంలో ఆమె ఆరోగ్య పరిస్థితి తెలిసి కూడా ఇలాంటి ఉద్యమంలో పాల్గొనడం ఆమె ఆరోగ్య రీత్యా అంత మంచిది కాదన్నది తెలిసిందే. అయితే ఇక్కడ పోలీసుల తీరును తప్పు బట్టడం కూడా కత్తి మీద సాము లాంటిదే. వారి ఉద్యోగాలు కూడా ముళ్ళ కంప మీద నడిచినట్లే అన్న ధోరణి కూడా వ్యక్తం అవుతోంది అయితే ఇక్కడ ఎవరు ఆరోగ్యంగా ఉన్నారు. ఎవరు అనారోగ్యం గా ఉన్నారనే విషయాలు వాస్తవానికి ఇరువురికి తెలియని విషయం. ఇలాంటి పరిస్థితులలో జరిగిన సంఘటన,జరుగుతున్న సంఘటన పట్ల సమాజం నుంచి నిరసన తెలిపే హక్కు లేదని చెప్పలేం. అదే తరుణంలో అనుకోని ఇలాంటి సంఘటనల వల్ల అనర్థాలు జరిగితే వాటికి బాధ్యత వహించేవారు ఎవరూ అన్న ప్రశ్న ఎందుకు తమకు తామే వేసుకోలేక పోతున్నారు విజ్ఞులైన వారు అన్నది ఇక్కడ ప్రధానంగా జరుగుతున్న చర్చ. ఇక ప్రభుత్వాల పాత్ర ఏమిటీ అన్నది ఆలోచన చేస్తే అది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి. కారణం గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే గ్రామ వార్డు సచివాలయాల ద్వారానే సాధ్యం అవుతుందని 2019 అక్టోబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ వార్డు సచివాలయాల రూపకల్పన చేసి ఒక లక్షా ముప్పై వేల మంది పై చిలుకు ఉద్యోగాలను రూపకల్పన చేసి ఊరూర గ్రామ సచివాలయాలు నిర్మాణం చేపట్టడం జరిగింది. మరి ఆయన అదృష్టమో దురదృష్టమో కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉండి దాదాపు రెండు సంవత్సరాలు పాలన అస్తవ్యస్తంగా నడవడం ,జనజీవనం కూడా స్తంభించి పోవడం అందరికీ విధితమే. అదే విపత్తు లేకుండా పోయి ఉంటే జగన్ మోహన్ రెడ్డి పాలన లో ఏమి జరిగి ఉండేదో పూర్తిగా తెలిసేది. ఇక్కడ ప్రధానంగా ఆలోచన చేయాల్సిన విషయం ఏమిటంటే ఏ ప్రభుత్వమైన. ఒక కార్యక్రమం చేసినప్పుడు ఆ కార్యక్రమం ప్రజల జీవితాలలో ముడిపడి ఉన్నప్పుడు భవిష్యత్ దృష్ట్యా అన్ని రకాల చర్యలు ఎందుకు తీసుకోలేక పోతున్నారనేది ప్రశ్న. అంటే సమాజం లో మన రాజ్యాంగం ఇచ్చిన అమితమైన స్వేచ్ఛ అన్నది కొందరికి వరం అవుతుంటే మరికొందరికి శాపంగా మారిందనేది వాస్తవం. ఒక అక్షరాస్యుడికి ఉద్యోగం రానంత వరకు రాలేదని నిందలు వేయడం, రోడ్డెక్కడం వచ్చాక పని ఒత్తిడి,జీతం సరిపోవడం లేదని అదే రోడ్డెక్కడం చూస్తూనే ఉన్నాం. అప్పుడు ఇప్పుడూ రోడ్డెక్కడం అన్నది సర్వ సాధారణం అవ్వడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ చేసుకున్న అదృష్టమని భావించక తప్పదు. కాదంటే జరిగే అపార్థాలు,అనర్థాలు వేరుగా ఉంటాయన్నది లోకోత్తర ధర్మం. మరి ఇలాంటి పరిస్థితులలో ప్రజల కోసం,ప్రజల చేత ఎన్నుకోబడిన నేతలు ఒక విధానపరమైన నిర్ణయాలు తీసుకుని చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసి ఈ రాష్ట్రం సుభీక్షంగా ఉండేలా చేయడం అన్నది సాధ్యం కాదా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మేధావి వర్గాలు. అన్ని సక్రమంగా జరిగి అమలు జరుగుతున్న ఉద్యోగులే తమకు ఇంకా వసతులు సౌకర్యాలు కల్పించాలని పోరాటం చేసి ఒప్పుకుంటే పాలాభిషేకం, ఒప్పుకోక పోతే తైలాభిషేకం చేస్తున్న విషయం తెలిసిందే అయినా ఒక ప్రభుత్వం చేసిన పనుల్లో లోపాలు ఉంటే తరువాత ప్రభుత్వం వాటిని సరిదిద్ది చేయడం లో నిర్లక్ష్యం వహించడం మూలాన ఉద్యమాలతో రోడ్డెక్కి అలజడులు లేపడం వలన అనుకోని సంఘటనల వల్ల నిష్కారణంగా నిండు నూరేళ్లు నిండక ముందే ఈ లోకం నుంచి నిష్క్రమణ చెందుతూ ఉన్నారనే ఆవేదన,ఆందోళన యావత్ ప్రజానీకం నుండి బహిర్గతం అవుతుంది ఇప్పటికైనా ప్రజలను పాలించే ప్రభువులు వీలయితే ప్రజలను రక్షించక పోయినా పర్వాలేదు కానీ ఇలా భక్షించే విధానాలు వద్దని చేతులెత్తి మొక్కుతోంది మానవ సమాజం.

## సంపాదకీయం

### నిరంకుశ నిర్వాకాలు, నిరసన జ్వాలలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) నిరంకుశ పక్షపాత వైఖరిపై చెలరేగిన దుమారం మోడీ 3.0 సర్కారు హయాంలో విశ్వసనీయత కోల్పోయిన వ్యవస్థల పై విస్ఫోటనమే. రాజ్యాంగ పరంగా సిఇసి కేంద్రంగా నడుస్తున్నప్పటికీ నిజానికి ఇది ఎన్నికల వ్యవస్థను దాన్ని రాజకీయ రాజ్యాంగ సాధనంగా చేసుకున్న కేంద్ర సర్కారు మొత్తానికి వర్తిస్తుంది. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ద్వారా ఇది బయటకు రావడమూ, వెనువెంటనే సుప్రీంకోర్టులో కూడా చర్చ కావడమూ, ఒక ఎత్తు. బిజెపి పెద్ద మెతకగా వుంటాయని పేరున్న పార్టీలే పాలక ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు ప్రశ్నలు కోరడం మరో ఎత్తు. 'సర్' అమలుకు వచ్చిన నాటి నుంచి నూరు పాళ్లు సమర్థిస్తున్న ఏకైక పక్షమైన బిజెపియే ఈ సమయంలో సిఇసి నీ ఎన్నికల వ్యవస్థను భుజాన వేసుకున్న ఏకైక పార్టీగా ముందుకు రావడం మరో కోణం. సిఇసి రాజీనామాకు డెడ్‌లైన్ విధించి జంతర్ మంతర్ 2.0 తప్పదని సిజెపి హెచ్చరించడం ఇంకో కోణం. ఈ సమయంలో అసలు మౌలిక ప్రజాస్వామ్య లక్షణాల పరిరక్షణ కోణం లోగాక సిఇసి నియామకం బిల్లు, ఇ.సి పని పద్ధతులు రాజ్యాంగ నిబంధనల వంటి అంశాలకే పరిమితమైన మాటల గారడీ చేస్తున్న మీడియా కథనాలు మరో కోణం. ఎందుకు టి ఇంత సంచలనంలోనూ ఇ.సి నుంచి సాంకేతిక ప్రకటనలు పరిమితమూలుగా విడుదలవుతుండటం గమనించదగింది.?

**దేశవ్యాపిత సంచలనం ? :** ఈ వార్త దావానలంలా వ్యాపించడంలో మొదట చెప్పుకోవలసింది 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' రిపోర్టర్ రితికా చోప్రాను. బహుశా చాలా కాలం తర్వాత మీడియాలో ఒక షాకింగ్ కథనం వెలువరించిన ఘనత ఆమెకే దక్కుతుంది. గత కొంత కాలంగా 'సర్' పైన ఆమె వరుస పరిశోధన కొనసాగిస్తూ వచ్చింది. 10 నెలల్లో 14 సార్లు, ఒక రోజే నాలుగుసార్లు సిఇసి జ్ఞానేష్ కుమార్ మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీల అభ్యంతరాలను తోసిపుచ్చారన్నది ఆమె బయటపెట్టిన అంశం. ఆధారాలతో సహా వెల్లడించిన ఈ వాస్తవాలను ఎవరూ కాదనలేరు. దాంతో భిన్నాభిప్రాయాలు సాధారణమేనన్న సమర్థనతో బయటపడటానికి సిఇసి తో పాటు బిజెపి నేతలు కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ బయట ప్రతిపక్షాల ఉద్యమం, రాష్ట్రాలను పాలించే ప్రభుత్వాలూ మాజీ సిఇసి లు అదే విషయమై పోరాడుతున్న నేపథ్యం ఇక్కడ కీలకమైంది. యోగేంద్ర యాదవ్, పరకాల ప్రభాకర్ వంటి నిపుణులు ఆ అంశం పైనే అధ్యయనం చేస్తూ దేశమంతటా పోరాడుతున్నారు. సుప్రీం కోర్టులో ఒకటికి పదిసార్లు కేసులు నడిచాయి. పార్లమెంటులోనూ ప్రకంపనలు రేగాయి. సంధు, జోషీ లు అభ్యంతరం పెట్టిన అంశాలు బయట జరిగే పోరాటాలలో ప్రతిధ్వనిస్తున్నవే. రాజీవ్ కుమార్ పదవీ విరమణ తర్వాత జ్ఞానేష్ కుమార్ నియామకం జరిగిన తీరే అభ్యంతరకరం. దానికి ముందు ఇ.సి లు అరుణ్ గోయెల్, అశోక్ లావాసాలు ఆత్మరక్షణగా నిష్క్రమించారు. సంధు, జోషీ లు కూడా పాలక కూటమి ఎంపిక చేసిన వారే. కనుక ఎన్నికల సంఘం కథ మొత్తం అడుగడుగునా మలుపులతోనే నడుస్తున్నది. సిఇసి ఎంపిక ప్రక్రియలో ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) వుండాలన్న కోర్టు సూచనను కూడా పార్లమెంటు పేరుతో ఏకపక్షంగా తోసిపుచ్చి ప్రధాని, ఆయన నియమించిన మరో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. వారే ఇద్దరున్నాక ప్రతిపక్ష నాయకుడు వున్నా అలంకారమన్నట్టే తయారైంది.?

**జ్ఞానేష్ నేపథ్యం ? :** జ్ఞానేష్ కుమార్‌ను వివిధ శాఖల మధ్య వేగంగా పైకి నెట్టిన తీరు, హోంమంత్రి అమిత్ షా నమ్మకస్థుడైన అధికారిగా ఆయన నిర్వహించిన పాత్ర కూడా క్రమపద్ధతిలోనే నడిచాయి. మోడీ అమిత్ షాలతో కలసి సిఇసి కుట్ర పన్నారని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించడానికి కారణమదే కావచ్చు. అయితే 2023లో పార్లమెంటు ఈ బిల్లు ఆమోదించిన రోజునే సభలోని వందలాది మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం కూడా ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. సస్పెండ్ కాని రాహుల్ గాంధీ సభలో దీనిపై ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ఒక మీడియా వ్యాఖ్యానం చేయడం కూడా చర్చను పక్కదోవ పట్టించే ప్రయత్నంగానే కనిపిస్తుంది. సిఇసి రాజీనామా చేయాలని 'హిందూ' సూటిగా సంపాదకీయమే రాసింది. ఇ.సి వివరణ ఇవ్వాలనీ, ప్రతిష్ట కాపాడుకోవాలని 'ఈనాడు' రాసింది. అసలు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఈ కథనాన్ని తీసుకురావడం కార్పొరేట్ విభజనలో భాగమేనని కూడా వాదనలున్నాయి. ఇద్దరు ఇ.సి లు ఒక నిర్ణయం తీసుకుని బయటపెట్టారంటే వారు కూడా భరించలేనంత దారుణంగా పరిస్థితి తయారైందని సిద్ధార్థ వరదరాజన్ వంటి మీడియా ప్రముఖులు వివరిస్తున్నారు. ఇదే పత్రిక రెండేళ్ల కిందట 'సర్'పై విమర్శలను తూర్పారబడుతూ సంపాదకీయమే రాసింది. ఇప్పుడు కూడా 'న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్' ఈ కథనాన్ని తనదిగా స్వీకరించలేదు. పత్రికలూ వెబ్‌సైట్లు, చానళ్లలో కొన్ని అటూ ఇటూ తిప్పి దీన్ని తక్కువ చేయడానికి తంటాలు పడుతున్నాయి. అభిశంసన ప్రక్రియ చాలా జటిలమైంది గనక ఆయన కేమీ కాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కొద్ది వారాల కిందట విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇంటి దారి పట్టిన తీరును వీరు మర్చి పోతున్నారా? రాజకీయాలలో సాంకేతికాంశాలే ఎప్పుడూ కాపాడలేవు. ఇప్పుడు తమ భిన్నాభిప్రాయాలు బయటపెట్టినంత మాత్రాన తానేమీ మిగిలిన ఇద్దరు ఇసిలను వీరులుగా భావించడం లేదని యోగేంద్ర యాదవ్ స్పష్టం చేశారు. గతంలో కమిషనర్‌గా వున్న అశోక్ లావాసా 2022లో సిఇసి అయివుండేవారు. పది సందర్భాల్లో ఆయన అప్పటి సిఇసి రాజీవ్ కుమార్ చర్యల కు అభ్యంతరం పెట్టారు. అయితే మాట చెల్లకపోవడంతో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వి.పిగా పదవి తీసుకుని నిష్క్రమించారు. ఒకవేళ జ్ఞానేష్ గనక వైదొలగితే సీనియారిటీని బట్టి సుఖ్‌బీర్ సింగ్ ఆ స్థానంలోకి రావలసి వుంటుంది. ?

**ఎన్డీఎలో ప్రకంపనలు ? :** సిఇసి కి సంబంధించి కీలకమైన రాజకీయ పార్టీల నుంచి వస్తున్న స్పందనలు కూడా అదే అభిప్రాయం కలిగిస్తాయి. ఎన్‌డిఎ లో భాగస్వామ్య పక్షాలైన లోక్ జనశక్తి పార్టీ (ఎల్.జె.పి రామ్ విలాస్), తెలుగుదేశం, రాష్ట్రీయ లోక్‌మోర్చాల నేతలు పలు రూపాల్లో విభిన్న స్పందనలు వెలిబుచ్చారే గానీ బిజెపి లా పూర్తిగా సమర్థించేందుకు సిద్ధపడలేదు. ఎన్నికల ప్రక్రియలపై సిఇసి జ్ఞానేష్ వెంటనే సమగ్రమైన, సవివరమైన వివరణ ఇవ్వాల్సిందేనని కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ గట్టిగా కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రమైన రాజ్యాంగ సంస్థ కాబట్టి వాస్తవాలు చెప్పకపోతే విశ్వసనీయత దెబ్బ తింటుందన్నారు. గతంలోనూ జెన్ జి ఆందోళనలపై నిర్బంధం విషయంలో సామ్రాట్ చౌదరి విధానాలను పాశ్వాన్ తప్పుబట్టారు. మరో పెద్ద భాగస్వామ్య పార్టీ జెడియు ఎకరూప పౌరస్మృతి విషయంలో ఇప్పటికే భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చింది. ఇక తెలుగుదేశం లోక్‌సభాపక్ష నాయకుడు లావు కృష్ణదేవరాయలు కూడా వివరణ ఇవ్వాలని కోరారు. కాకపోతే 'సర్' ప్రక్రియ ఏపి వరకూ సక్రమంగా జరిగిందని ఆయన కితాబునివ్వడం కొసమెరుపు. ఆర్.ఎల్.ఎం కు చెందిన కేంద్రమంత్రి కుష్వాహా కూడా ఇ.సి వివరణ కోరారు. ఇప్పటివరకూ ఇ.సి పేరిట అధికారిక ప్రకటనలు వస్తున్నా అవి ఎవరు ఇచ్చిందీ స్పష్టత లేదు. ఒక విధంగా ఏకపక్ష ధోరణికి కొనసాగింపుగానే వుంటున్నాయి. ?

**జగన్, నవీన్‌ల విమర్శ ? :** వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా సిఇసి విశ్వసనీయత, పారదర్శకత కాపాడుకోవాలని కోరారు. 2023 సిఇసి నియామక చట్టాన్నే పునఃసమీక్ష చేయవలసి వుందని గట్టిగా సూచించారు. ఇక 'సర్' ప్రక్రియకు సంబంధించి ఏ.పి లో తమ అభిమానుల లక్షల ఓట్లు తొలగించబడ్డాయని కూడా విమర్శించారు. దీని కొనసాగింపుగా మాట్లాడిన వైసిపి నాయకులు సిఇసి నిరంకుశంగా వ్యవహరించడాన్ని తప్పు పట్టారు. వైసిపి నేతలు అందులోనూ జగన్ కేంద్రం నిర్ణయాలపై, సమస్యలపై ఇంత సూటిగా మాట్లాడటం అరుదు. కొద్దిరోజుల కిందట కూడా జెన్ జి ఆందోళనలు, బొద్దింకలు పుట్టుకు రావడం వంటి అంశాలు ఆయన ప్రస్తావించడం పరిశీలకులను ఆకర్షించాయి. బిఆర్‌ఎస్ కూడా 'సర్'లో సామూహిక ఓట్ల తొలగింపును ప్రస్తావిస్తూ సిఇసి పై విమర్శలు చేసింది. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి, బిజెడి అధినేత నవీన్ పట్నాయక్ కూడా సిఇసి నిర్వాకాలను నిలదీశారు. 'సర్'లో ఓట్ల తొలగింపును తప్పుబట్టారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా మొదటిసారిగా ఈ పరిణామం తర్వాత సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీకి ఫోన్ చేసినట్టు మీడియా నివేదించింది. తాజా పరిణామం ఎంత ప్రభావం చూపుతున్నదో ఈ ఉదాహరణలన్నీ చెబుతున్నాయి. ఏది ఏమైనా తాము అందరినీ కలుపుకుని అభిశంసన దిశలో వెళతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. సిఇసి రాజీనామా చేయకపోతే గాంధీ జయంతి నుంచి జంతర్ మంతర్ 2.0 ప్రారంభిస్తామని సిజెపి అధ్యక్షుడు అభిషేక్ దీప్కే ప్రకటించడం కూడా ఆసక్తి కలిగించింది (కాకపోతే 'సర్' విరమించే వరకూ రాజకీయ పార్టీలు ఎన్నికలను బహిష్కరించాలని ఆయన అన్నమాటకు ఎలాంటి మద్దతు రాలేదు సరికదా కొంత అభ్యంతరం వ్యక్తమైంది.).?

## నేపాల్‌లో కుంభవృష్టి..

వరద తీవ్రత ఊహకందని స్థాయికి చేరడంతో మధ్య, పశ్చిమ, తూర్పు నేపాల్ ప్రాంతాల ప్రజలకు అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. కాళీ గండకీ నది పోటెత్తడంతో స్యాంగ్జా సమీపంలోని 144 మెగావాట్ల మీర్మీ జలవిద్యుత్ డ్యామ్ గేట్లను పూర్తిగా ఎత్తివేసి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. వరదల ధాటికి వందలాది ఇళ్లు కొట్టుకుపోవడంతో పాటు రహదారులు, కీలక వంతెనలు తెగిపోయి గ్రామాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. దాదాపు 1,500 మందికి పైగా నిరాశ్రయులుగా మారగా, లోతట్టు ప్రాంతాల ప్రజలను రెస్క్యూ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. గత నెలలో సంభవించిన వరదల మిగిల్చిన 1,453 మంది మరణాల విషాదం నుంచి తేరుకోకముందే, మళ్లీ వరదలు ముంచెత్తడంతో నేపాల్ ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు.

## 2029 లోగా ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్

పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ... వచ్చే ఏడాది తొలి మూడు నెలల్లో మంగళగిరి 100 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. మహానాడు కట్ట రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. మొదటి విడతలో 3,002, రెండో విడతలో 2,670, మూడో విడతలో 388 పట్టాలతో కలిపి సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులకు ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించామని లోకేష్ పేర్కొన్నారు. నిడమర్రు పాఠశాలను ఆదర్శంగా అభివృద్ధి చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే ప్రారంభమైందన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, పోతినేని శ్రీనివాసరావు, ముమ్మిడి సత్యనారాయణ, పడవల మహేష్, పల్లబోతుల శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు, దాసరి కృష్ణ, టిడిపి మంగళగిరి నియోజకవర్గం నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి గుంటూరు జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు రూరల్ గ్రామాల పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు, ఇళ్ల పట్టాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం..

మొదటి పేజీ తరువాయి


సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

## జగన్ పాలనలో బీసీలకు ద్రోహం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో బీసీలను వెన్నుపోటు పొడిచిన వైసీపీ నాయకులు, ఇప్పుడు దొంగ నాటకాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణగదొక్కే ఉద్దేశంతోనే స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందని మంత్రి ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16,800 మంది బీసీలు తమ రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తమ ప్రభుత్వం బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి, అందుకు అనుగుణంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" తీసుకురానున్నట్లు కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా ప్రకటించారు. నారా లోకేశ్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో రూ.32,534 కోట్లను కేటాయించిందని, వారి ఆర్థిక స్వావలంబన కోసం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు జరిగినా అప్పటి




ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం మత్స్యకారులు, చేనేత కార్మికులు, వడ్డెరలు వంటి అన్ని వర్గాలకు ప్రత్యేక పథకాల ద్వారా భరోసా కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు.



## మరో వాయుగుండం

ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కు తూర్పు ఈశాన్య దిశగా సుమారు 580 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బంగ్లాదేశ్ వైపు ప్రయాణిస్తోంది. వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ రానున్న 72 గంటల్లో ఈశాన్య బంగాళాఖాతం-బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కళింగపట్నం సమీపంలో తీరం దాటింది. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. తాజాగా మరో వాయుగుండం ఏర్పడటంతో ఏపి పై దాని ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై వాతావరణశాఖ అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, సెప్టెంబర్ 29, 2026


# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### మీకోసం కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎం నవీన్



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అధికా రులను ఆదేశించారు.సోమవారం కలెక్టరే ట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మంది రంలో నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకో సం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి కే. శ్రీధర్ రెడ్డి, బందరు డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, మెప్మా పీడీ సాయిబాబు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను ఓపికగా ఆలకించారు. సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులను పిలిపించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు.ప్రజలు సమర్పించే ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అర్జీల వివరాలు: తన కుమారుడికి గతంలో గిఫ్ట్ డీడ్ ద్వారా బదలాయించిన 1 ఎకరం వ్యవసాయ భూమి, 4 సెంట్ల స్థలానికి సంబంధించిన పత్రాలను తిరిగి ఇప్పించి, గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయాలని కోరుతూ మొవ్వ మండలం, మొవ్వ పాలెం గ్రామానికి చెందిన ఊసా సుబ్బారావు అర్జీ సమర్పించారు. గతంలో తన ఆస్తులను కుమారుడి పేరున గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేయించానని తెలిపారు. వృద్ధులైన తమ బాగో గులు చూడటం లేదని, ఆస్తి పత్రాలు, ఏటీఎం కార్డును కుమారుడు, కోడలు తిరిగి ఇవ్వడం లేదని, తిండి కూడా పెట్టడం లేదని వివరిం చారు. ఈ విషయంపై గత మూడు నెలలుగా ఆర్డీవో ఉయ్యూరు, తహసీల్దార్, రెవెన్యూ అధికారులను ఆశ్రయించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొంటూ, తనకు న్యాయం చేయాలని కోరారు.చల్లపల్లి మండలం, వక్కలగడ్డ గ్రామా నికి చెందిన కర్రా వెంకట రత్నం, తన కుటుం బం నివసిస్తున్న పూరిగుడిసెపై మూడు నెలల క్రితం గ్రామ పంచాయతీకి చెందిన తాటిచెట్టు విరిగి పడటం తో ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంస మైందని తెలిపారు. పంచాయతీ అధికా రులు, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫొటోలు తీసి నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చినప్ప టికీ ఇప్పటివరకు పరిహారం అందలేదని పేర్కొన్నారు. పలుమార్లు పంచా యతీ కార్యాల యాన్ని ఆశ్రయించినా కాలయా పన చేస్తు న్నారని తెలిపారు. తమది నిరుపేద కుటుం బమని, ఇంటి నష్టం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పంచాయతీ ద్వారా త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.కృష్ణాజిల్లాలో దివ్యాం గులకు అవసరమైన ఉపక రణాలు అందు బాటులో లేకపోవ డంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణాజిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కలెక్ట ర్‌కు అర్జీ సమర్పించింది. చంక కర్రలు, హియరింగ్ ఎయిడ్స్, ఎంఆ ర్ కిట్స్ తదితర ఉపకరణాలు అందుబాటులో ఉంచాలని కోరారు. దివ్యాంగ లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఉపకరణాలను త్వరిత గతిన అందుబాటులోకి తెచ్చి, అర్హులైన వారికి అందజేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్య క్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వ రావు, డిఆర్డిఏ పీడీ హరిహరి నాథ్, డ్వామా పీడీ ఎస్ శివప్రసాద్ యాదవ్, ఎల్డిఎం సి రవీంద్రా రెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఐ విమల, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు జే జ్యోతి, జ్యోతి రమణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, సర్వే ఏడి లక్ష్మణ రావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాల నోడల్ అధికా రి పద్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, హౌసింగ్ పీడీ వెంకట్రావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### అంగన్వాడీ సూపర్వైజర్ ఎన్. నిర్మల

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : గర్భం దాల్చిన నాటి నుంచి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ ఎన్. నిర్మల సూచిం చారు. మచిలీపట్నం రైలుపేట అంగన్వాడీ కేంద్రంలో సోమవారం 'అంగన్వాడీ ఉత్సవం–సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా లబ్ధిదారులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్మల మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, శిశు సంరక్షణకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారులకు అందించే ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న వివిధ సంక్షేమ సేవలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ సేవలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు చేరేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు నిర్మల తెలిపారు.కార్యక్రమంలో రైలుపేట, రిక్షా డ్రైవర్స్ కాలనీ అంగన్వాడీ కార్యకర్తలు వి.ఎం. స్వర్ణలత, సి.హెచ్. పద్మావతి, హెల్పర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలశౌరిని ఘనంగా సత్కరించిన రాధా రంగా మిత్రమండలి

### ❖ రాధా రంగా మిత్రమండలి సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి ❖ మేయర్ అభ్యర్థిత్వంతో పాటు 10 కార్పొరేటర్ డివిజన్లకు అవకాశం ఇవ్వాలి ..బాల సౌరికి వినతి పత్రం



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరిని రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర–తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు, మహిళా కమిటీ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో బాలశౌరిని కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించారు.ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ మచిలీపట్నం అభివృద్ధికి ఎంపీ బాలశౌరి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గోవా షిప్‌యార్డులో మచి లీ ప ట్నంలో నౌక నిర్మాణ కర్మాగారం ఏర్పాటుకు రూ.8 వేల కోట్ల పెట్టుబడికి సంబం ధించిన నిర్ణయం రావడం అభినందనీయమ న్నారు. ఈ ప్రాజెక్టుతో 10 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.మచిలీపట్నం అభివృద్ధికి కృషి చేస్తు న్న బాలశౌరిని రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో తొలిసారిగా ఘనం గా సత్కరించడం జరిగిందన్నారు.అలాగే రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాధా రంగా మిత్రమండలి సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, మేయర్ అభ్యర్థి త్వంతో పాటు 10 కార్పొరేటర్ డివిజన్లకు అవకాశం ఇవ్వాలని బాలశౌరిని కోరినట్లు ధర్మారావు తెలిపారు. కూటమి విజయానికి మిత్రమండలి తరఫున గతంలో కృషి చేశామని గుర్తుచేశారు.ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి తన పేరును సిఫార్సు చేస్తూ బాలశౌరి లేఖ ఇచ్చినప్పటికీ, కూటమి పొత్తులో భాగంగా ఆ పదవి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎస్ బేగ్‌కు దక్కిందన్నారు. ఆ సమయంలో తాము నిరుత్సాహపడలేదని, ఈసారి తమకు అవకా శం కల్పించాలని రాధా రంగా మిత్ర మండలి నాయకులు కోరినట్లు తెలిపారు. సుమారు వంద మందికి పైగా మిత్ర మండలి నాయకులు ఈ సందర్భంగా బాలశౌ రిని కలిసి తమ అభ్యర్థ నను తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ధర్మారావు తెలిపారు.ఈ కార్యక్రమం లో వన్నెంరెడ్డి ప్రసాద్, విన్నకోట సుబ్బారావు, పద్మనాభుని శేఖర్, ముంగండ బాలకుమారి, అమ్ముల కళ్యాణి, మట్టా దత్తుడు, వెన్న నాగఫణిరాజ్, మోగంటి బాలాజీ, నిడదవోలు శ్రీనివాసరావు, బంగారపు కొట్టు మల్లి, ఇంటి రామా రావు, నరహరశెట్టి రామకృష్ణ, తోట బుజ్జి, గుడిసేవ విజయ్‌కుమార్, చలమలశెట్టి మల్లేశ్వరరావు, ఘంటసాల శ్రీరామమూర్తి, చింతల మడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెలమలశెట్టి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం

### అగ్ని ప్రమాద బాధితులకు ట్రస్ట్ చేయూత




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : ఇటీవల మచిలీపట్నం శారదానగర్ 31వ డివిజన్‌లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పులివర్తి సురేష్ కుటుంబానికి చెలమలశెట్టి చారిటబుల్ ట్రస్ట్ తరపున నిత్యావసర వస్తువులు, పండ్లు, దుస్తులు తదితర సామగ్రిని సోమవారం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయం చేశారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అన్ని వర్గాల వారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్వర్ తక్షణమే రాజీనామా చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు, ఎన్నికల ప్రక్రియలో జరు గుతున్న అక్రమాలు మరియు ఈసీ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన ఎన్నికల అధికారుల (CEO) కార్యాల యాల ముట్టడికి పిలుపునిచ్చింది.ఈ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా, మాజీ ఎంపీ శ్రీ జి.వి. హర్షకుమార్ సూచనలు మరియుమార్గ దర్శకత్వంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి.వి. శ్రీరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వెళ్లిన నాయ కులు ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ ఉద్రిక్త నిరసన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయ తలుపులకు కాంగ్రెస్ కండు వాలతో తాళం వేసి తమ నిరసనను తెలిపారు. అంతేకాకుండా, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలంటూ రాసిన పోస్టర్లను ఈసీ కార్యాలయ ప్రధాన ద్వారానికి అంటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ఎన్నికల కమిషన్ వైఖరిని కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పునరుద్ధరించే వరకు మరియు సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు AICC ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు.మీడియా కాంటాక్ట్:ఆల్ ఇండి యా కాంగ్రెస్ కమిటీ (AICC) ప్రెస్ సెల్న్యూఢిల్లీ, ఇండియాబ్రేకింగ్ న్యూస్ ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద మిన్నంటిన కాంగ్రెస్ ఆందోళనలు.. ఈసీ కార్యాలయానికి తాళం వేసి, జ్ఞానేష్ కుమార్ రాజీనామా పోస్టర్లు ప్రత్యక్షం! ఎన్నికల ప్రక్రియలోని వ్యత్యా సాలపై AICC అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో దేశవ్యా ప్తంగా కాంగ్రెస్ నిరసనలు తీవ్రరూపం దాల్చాయి.సీనియర్ నాయకుడు శ్రీ జి.వి. హర్షకుమార్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ నేత జి.వి. శ్రీరాజ్ మరియు ఇతర సీనియర్ నాయకులు వేలాదిమంది కార్యక ర్తలతో కలిసి సీఈఓ కార్యాలయానికి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. తీవ్ర నిరసనల మధ్య నాయకులు ఈసీ కార్యాలయ ప్రధాన ద్వారానికి కాంగ్రెస్ కండువాలతో తాళం వేసి, ముట్టడించారు. అదేవిధంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ప్రధాన తలుపుపై పోస్టర్లు అంటించారు. కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



# వినాయక పందిర్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విక్కుర్తి రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ మోపిదేవి మండలం నాగాయతిప్ప, మోపిదేవిలంక, పెదప్రోలు గ్రామాల్లో సోమవారం వినాయక పందిర్లను అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు సోదరుడు విక్కుర్తి రాంబాబు సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల్లో ప్రత్యేక పూజ లు నిర్వహించారు.అనంతరం నాగాయతిప్ప, మోపిదేవిలంక గ్రామాల్లో నిమజ్జనానికి బయలుదేరిన వినాయక విగ్రహాల ఊరేగింపులను రాంబాబు ప్రారం భించారు. పెదప్రోలు గ్రామంలోని వినాయక మందిరం వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు విక్కుర్తి రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ దక్షిణ చిరువోలులంకలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ రామచంద్రాపురం పంప్ హౌస్, త్రాగునీటి చెరువులు పరిశీలించిన ఎమ్మెల్యే






ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది ప్రజలకు ఉత్తమ సేవలు అందిం చాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలు లంక స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఎమ్మె ల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజ రు, పనితీరు పరిశీలించారు. గ్రామంలో త్రాగునీటి వనరులు, సరఫరా పరిస్థితి ఆరా తీశారు. గ్రా మంలో సాగు విస్తీర్ణం, పరిస్థితి ఆరా తీశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో మందులు, వైద్య సేవలు పరిశీలించి సిబ్బంది సేవలు ఆరా తీశారు. అనంతరం రామచంద్రాపురం పంప్ హౌస్, త్రాగునీటి చెరువులు పరిశీలించారు.

# అన్నసమారాధన

### అవనిగడ్డ 6వ వార్డ్ నందు శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డు నందు శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి 15వ వార్షికోత్సవ మహోత్సములు సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు అందుకొని, అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్ర మాన్ని ప్రారంభించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ జడ్పీటీసీ మరియు కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు చింతలపూడి లక్ష్మీనారాయణ( లచ్చి) , కృష్ణాజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వర రావు, అవనిగడ్డ మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, అవనిగడ్డ మాజీ సర్పంచ్ మరియు కృష్ణాజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు నలుకూర్తి పృథ్వీరాజ్, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి సుబ్రమణ్యం, చింతలపూడి శ్రీవాసరావు(పిచ్చియ్య), చింతలపూడి శ్రీనివాసరావు (పసి), పుల్లేటి వెంకట సుబ్బారావు, మామిడిబత్తిన ఫణి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 29 సెప్టెంబరు 2026


## రైతులు, ప్రజల సంక్షేమమే ధ్యేయం

### డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో రైతులు, ప్రజలకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టినట్లు సొసైటీ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తెలిపారు.నగరంలోని డీసీఎంఎస్ సొసైటీ హాలులో సోమవారం పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజనసభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ సొసైటీ పరంగా విధుల వినియోగం సక్రమంగా జరిగిందని తెలిపారు.కొంతమంది అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.తన హయాంలో డీసీఎంఎస్ అందరికీ అందుబాటులో ఉంటూ రైతులు, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.సొసైటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు.ఆప్కాబ్ చైర్మన్ గని వీరాంజనేయులు మాట్లాడుతూ చాగంటి మురళీకృష్ణ సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. డీసీఎంఎస్,డీసీసీబీలు ఏ విషయమైనా సంయుక్తంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ సభ్యులు,డీసీఎంఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈగల్ టీం-19వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా




నశాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఏలూరు ఈగల్ డిపార్ట్మెంట్ , 19వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఏలూరులోని వివిధ విద్యాసంస్థలకు చెందిన సుమారు 200 మంది ఎన్సిసి క్యాడెట్లు పాల్గొని, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలకు, యువత కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ డిపార్ట్మెంట్ ఆర్ఎస్ఐ, బి. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా తమ ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు లేదా అక్రమ రవాణాకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసినట్లయితే ఈగల్ హెల్ప్‌లైన్ 1972 లేదా పోలీస్ ఎమర్జెన్సీ నంబర్ 112కు సమాచారం అందించాలని కోరారు. “మౌనాన్ని వీడటంబి కాల్ 1972” అనే నినాదాన్ని విద్యార్థులు, యువతలోకి. విస్తృతంగా తీసుకెళ్లే విధంగా అవగాహన కల్పించారు.

## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



స్వాతంత్ర్యోద్యమ విప్లవ దిక్సూచి భగత్‌సింగ్ అని,ఆయన దేశ యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని యువజన సమాఖ్య మాజీ నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమశం కర్ అన్నారు. ఏఐవైఎఫ్ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్ఆర్‌పేటలోని స్ఫూర్తి భవన్‌లో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం కురెళ్ల వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన పోరాటం యువతకు ఆదర్శమన్నారు.హేమశంకర్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ చేసిన త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువత సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారు.కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో దొంత కృష్ణ, భజంత్రి శ్రీనివాస్, శాయన అభిలాష్‌కుమార్, కొండేటి రాంబాబు పాల్గొన్నారు..

## గోపి లాకప్ డెత్ కేసులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

గుంటూరు జిల్లాకు చెందిన దళిత యువకుడు చీకటి గోపి లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొంటున్న తాడికొండ సీఐతో పాటు కారకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, చట్టప్రకా రం చర్యలు తీసుకోవాలని దళిత సేన ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి,అదనపు కలెక్టర్ దేవకీ దేవిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్, జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ కలిసి వినతిపత్రం సమర్పించారు.చీకటి గోపి కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాన్ని అందజేశారు.వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు పంపించి,తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని డీఆర్వో దేవకీ దేవి హామీ ఇచ్చినట్లు దళిత సేన నాయకులు తెలిపారు.

# అడుగులకు ఆసరా... జీవితానికి భరోసా!

- వంద మంది దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాల కోసం కొలతలు
- దాతల సహకారంతో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి





అవయవాన్ని కోల్పోయిన బాధను అనుభవిస్తున్న వారికి... ఇకపై తమ జీవితాన్ని తాము నడిపించుకోవాలనే ఆశను కల్పించేలా ఓ సేవా కార్యక్రమం తాళ్లపూడిలో మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. ‘సమాజమే మా కుటుంబం’ అనే సంకల్పంతో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ (చిడిపి) ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ అవయవాల కొలతల శిబిరాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన తాళ్లపూడిలోని డాక్టర్ మూర్తి ఆసుపత్రి-మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ వద్ద జరిగిన ఈ శిబిరానికి సుమారు వంద మంది దివ్యాంగులు హాజరయ్యారు. బెంగళూరుకు చెందిన వైద్యుల పర్యవేక్షణలో ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారు, పోలియో బాధితులకు వారి శారీరక అవసరాలకు అనుగుణంగా కృత్రిమ అవయవాల కోసం ఖచ్చితమైన కొలతలు తీసుకున్నారు.కొలతలు ఇచ్చిన వారికి సాఫ్ట్ లైనర్‌తో కూడిన జైపూర్ లెగ్స్, కాలిపర్స్ తదితర కృత్రిమ అవయవాలను పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నెల రోజుల్లోపు కృత్రిమ అవయవాలను సిద్ధం చేసి అమర్చనున్నట్లు నిర్వాహకులు ప్రత్తిపాటి నాగరాజు, జోడాల వెంకట్ తెలిపారు.కృత్రిమ అవయవం అంటే కేవలం ఒక సాధనం కాదు... జీవితంలో ముందడుగు వేయాలనుకునే వారికి అది ఒక కొత్త నమ్మకం. తమ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితిలో ఉన్న దివ్యాంగులకు స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడాలన్న ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.దివ్యాంగులను నడిపించే మనస్సు... వారి చిరునవ్వే మా సంస్థ లక్ష్యం అని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి అవసరమైన వారికి అండగా నిలుస్తామని డాక్టర్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు జోడాల వెంకటేశ్వరరావు, మణిమెల అంకబాబు, రామంచ ప్రవీణ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



పీ.జీ.ఆర్.ఎస్. అర్జీలను పారదర్శకంగా, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి పీ.జీ.ఆర్ ఎస్. కార్యక్రమం అమలాపురం కలెక్టరేట్ గోదావరి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.. జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైడియ దేవీ, డీఆర్వో వి.సుబ్బారావు, ఎస్డీసీ డి.అచ్చుతాకుమారి, డీఆర్డీఏ పీ డీ డి.రాంబాబు, డ్వామా పీడీ జీఎస్.రామ్ గోపాల్, సమగ్ర శిక్ష ఏపీడీ మమ్మి తదితరులతో కలిసి జిల్లా చుట్టూ ప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. భూ రికార్డు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురికి కాలువలకు పుడికతీత, ఇంటిస్థలం, గృహం, పింఛను, సదరం సర్టిఫికెట్, రోడ్లు మంజూరు వంటి అంశాలపై మొత్తం - 251 అర్జీలు అందాయి. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం పీ.జీ.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. పీ.జీ.ఆర్.ఎస్. కార్యక్రమం ద్వారా వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై అర్జీదారులు సంతృప్తిచెందేలా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన అర్జీల నివేదికలను సక్రమంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రజలు తమ ఫిర్యాదుల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్, మీకోసం ఆన్ లైన్ పోర్టల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, అలాగే అర్జీల పరిష్కార పురోగతిని నేరుగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల తమ సమస్యలపై తమ పరిధిలోని డివిజన్, మండల, స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయంలో స్థాయిలలో అధికారులకు సమర్పించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సేవలను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### వరదలు,భారీ వర్షాలకు

# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.



గోదావరి వరదలు, భారీ వర్షాల వలన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు, అన్నే భవనంలో వరదలు, ఇటీవల కురిసిన భారీ వర్షాల పంట నష్టాలపై ఆయన మాట్లాడారు. గోదావరి వరదలు,భారీ వర్షాల వలన జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి తీర ప్రాంతంలో మిరప పంటకు, నూజివీడు, ముసునూరు మండలాల్లో అరటి పంటకు, కృష్ణా డెల్టా పరిధిలో మినుము పంటకు, జిల్లాలకు ప్రాంతాల్లో వరి, కూరగాయలు, ఆయిల్ పామ్ తదితర పంటలకు వేలాది ఎకరాలలో నష్టం వాటిల్లిందని చెప్పారు. పంట నష్టాలు ఎన్యుమురేషన్ వెంటనే ప్రారంభించాలని కోరారు. పంట ఏ మేరకు నష్టం జరిగితే ఆ మేరకు నష్టాలను నమోదు చేయాలన్నారు. ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.50వేలు, వరి,మినుములు,ఇతర ఆహార పంటలకు ఎకరాకు రూ. 25వేలు తక్షణ పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన అన్ని పంటల రైతులకు పంటల బీమా పథకం వర్తింపజేయాలని, వారు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని కోరారు. కౌలురైతులు, పేద రైతులు ప్రైవేట్ అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, వారి ప్రైవేట్ అప్పులు మాఫీకి ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు. పంటలు నష్టపోయిన కౌలు రైతులకే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## జాషువా, భగత్‌సింగ్ సేవలు చిరస్మరణీయం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా, స్వాతంత్ర్య సమం యోధుడు షహీద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉప గ్రంథపాలకులు ఎ. నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సెట్‌వెల్ సీఈవో కె.ఎస్.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జాషువా రచనలు సామాజిక చైతన్యానికి ప్రతీకలని, ఆయన గబ్బిలం వంటి రచనలు సమాజంలోని అసమానతలను ప్రశ్నించాయని తెలిపారు. భగత్‌సింగ్ చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి యువతలో స్ఫూర్తి నింపారని పేర్కొన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను కూడా చదవాలని సూచించారు.కార్యక్రమంలో మేతర అజయ్ బాబు,జి. నరసింహారావు,బి. సురేష్, ఝాన్సీ రాణి, గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందించేందుకు చర్యలు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 29 నుంచి న్యాయ సలహా కేంద్రం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువగా సేవలందించాలనే లక్ష్యంతో జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మరో ప్రజాప్రయోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.పేదలు, అవసరార్థులకు ఉచితంగా న్యాయ సలహాలు అందించేందుకు న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో భాగంగా సెప్టెంబర్ 29, మంగళవారం ఉదయం నుంచి ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యాయ సలహా కేంద్రం ప్రారంభం కానుంది.ప్రజలు తమ న్యాయపరమైన సమస్యలను న్యాయ నిపుణుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సలహాలు పొందేలా ఈ కేంద్రాన్ని నిర్వహించనున్నారు.ఎమ్మెల్యే బడేటి చంటి ఇప్పటికే ప్రతిరోజూ ప్రజా వినతులను స్వీకరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.అలాగే ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ పేదలకు వైద్య సేవలు, అవసరమైన మందులను అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా న్యాయ సలహా కేంద్రం ఏర్పాటుతో ప్రజలకు మరో ముఖ్యమైన సేవ అందుబాటులోకి రానుంది.మొదటి వారంలో న్యాయ సలహా కేంద్రం నిర్వహణను పరిశీలించిన అనంతరం, ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి ప్రతి మంగళవారం ఇదే తరహాలో కేంద్రాన్ని కొనసాగించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.న్యాయ సేవలు అవసరమైన పేదలకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

### కొత్తపేటలో మూడు రోజుల్లపాటు

# ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు

### పోషకాహారం, తల్లిపాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మూడు రోజులపాటు అంగన్వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఏ. గజలక్ష్మి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ ఫాతిమా ఆధ్వర్యంలో మూడో రోజు చినగూళ్లపాలెం, గౌతమీనగర్, శ్రీనివాసపేట, పినిపేవారిపేట, గోగివారిపేట, రెడ్డప్పవారిపేట, కమ్మిరెడ్డిపాలెం, రామారావుపేట, గణేశ్‌నగర్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించారు. పోషకాహారం విలువలను వివరించడంతో పాటు పౌష్టికాహార తయారీపై ప్రదర్శన నిర్వహించారు. పీటీ పోషణ్ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు, పీఎంఎంవీవై (ప్రధానమంత్రి మాతృ వందన యోజన)లో నమోదు, మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. అలాగే పోషణ్ మాస్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టారు. పోషణ్ ఉత్సవాల్లో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాధాన్యం, చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు చైతన్యం కల్పించారు. అదే సమయంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నులిపురుగుల నివారణ కోసం ఆరోగ్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. పిల్లల్లో పోషకాహార లోపాలను నివారించి మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, చంటి పిల్లల తల్లులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామంలో పోషణ మాసం-2026 కార్యక్రమం నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ర్యాలి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నెం.141లో సోమవారం పోషణ మాసం-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వర్ణ గ్రామ సచివాలయ కార్యదర్శి కలిసి పోషకాహారం ప్రాధాన్యం, సమతుల్య ఆహారపు అలవాట్లు, చిన్నారులు మరియు గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి కటారి నాగేశ్వరరావు, శ్రీను గూడపాటి పాల్గొని పోషణ మాసం నిర్వహణను అభినందించారు. అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ టి యు పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఎస్ టి యు పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి/ మార్చి నెలలో జరుగనున్న ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గ శాసనమండలి ఎన్నికల సందర్భంగా 1.10.2026 నుండి 6.11.26 వరకు ఉపాధ్యాయుల వోటరు నమోదు కు ఎన్నికల సంఘం అనుమతి నివ్వడంతో ఉపాధ్యాయుల వోటు నమోదుకు ఫారం 19 లను అధ్యాపక ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ కార్యదర్శి అర్హులైన ఉపాధ్యాయులు సర్వీసు సర్టిఫికేట్ లతో ఫారం 19 లను పూర్తి చేసి, మండల తహశీల్దార్/మండల విద్యాశాఖాధికారి/ మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయాల్లో అందజేయాలని లేదా ఆన్లైన్ ద్వారా కూడా వోటును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు భవానీప్రసాద్, జిల్లా కార్యదర్శి దూది రాంబాబు,మహిళా కార్యదర్శి రమాదేవి, అనిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నటనపై శిక్షణ తరగతుల రెండవ బ్యాచ్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నటనపై శిక్షణ తరగతుల రెండవ బ్యాచ్ ప్రారంభం. అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో ఈరోజు రెండవ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభించినట్లు అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులు కాలవ్యవధి రెండు నెలలు ఉంటుందని. ఈ తరగతులను రెండు బ్యాచ్ లుగా విభజించామని. మొదటి బ్యాచ్ ఉదయం తొమ్మిది గంటల నుంచి 1:00 వరకు రెండవ బ్యాచ్ సాయంత్రం 5:30 నుండి 9గంటల వరకు జరుగుతాయని. డాక్టర్ ఇస్నాద్ రాథోడ్ ఈ తరగతులను నిర్వహిస్తారని. కాలేజీలో చదువుచున్న విద్యార్థులకు నటనలో శిక్షణ పొందుటకు ఆసక్తి గల వారికి రెండవ బ్యాచ్ శిక్షణ తరగతులలో ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందని. మొదటి బ్యాచ్లో శిక్షణ పొందిన వారిలో కొంతమందిని సినిమా ఆడిషన్ కి సెలెక్ట్ అయ్యారని. కొంతమంది టెలి ఫిలం లలో చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె ఎస్ పి ఎన్ వర్మ. కోశాధికారి గణపతిరాజు. సభ్యులు గుడాల హరిబాబు. మేనేజర్ బందె ల భాస్కర్. కెమెరామెన్ క్రరా నాగబాబు. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలే చిన్నారులకు మార్గదర్శకులు

- గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా కృషి చేయాలి
- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రత్తిపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవం-2026 నిర్వహించారు. ఇందులో భాగంగా "మన అంగన్వాడీ-మన బాధ్యత" అంగన్వాడీ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా బీజేపీ మహిళా నాయకురాలు సాయి అపర్ణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ బాబీతో కలిసి ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత చిన్నారులు ఎక్కువ సమయం అంగన్వాడీ కేంద్రాల్లోనే గడుపుతారని అన్నారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలకు కేవలం విద్య, ఆటపాటలకే పరిమితం కాకుండా వారి ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది తమ పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భిణులు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం అందేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పోషకాహార లోపం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అంగన్వాడీ సిబ్బంది చొరవ చూపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా గర్భిణులు, అంగన్వాడీ సిబ్బందిని సన్మానించారు. వారికి పోషకాహార ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం సందర్భంగా వానపల్లిలో అంగన్వాడీ ఉత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలోని బొడ్డుమిల్లిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం-2026 సందర్భంగా అంగన్వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీవో ఏ. గజలక్ష్మి ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ హిమశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పల్లి భీమారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ మునగాకు, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకుకూరలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రక్తహీనతను నివారించ వచ్చని



తెలిపారు. ఉప్పు, చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించి స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పిల్లలకు టీకాలు సకాలంలో వేయించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి వాటి ప్రాధాన్యతను వివరించారు. జంక్ ఫుడ్కు దూరంగా ఉండి సాంప్రదాయ ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

**అంగన్వాడీ సిబ్బందికి సన్మానం**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త కె. విజయ, సహాయకురాలు పీ. నాగలక్ష్మిలను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పీ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ పరిధిలోని తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా పల్లి భీమారావు, గణిశెట్టి వీరేష్, మాకల వీరన్న, మేడిద వెంకటగీతారం, పేరబత్తుల పెద్దకాపు, మేడిద వీరభద్రరావు, సత్యాల బహదూర్, మాకే నాగభూషణం తదితరులు హాజరయ్యారు.

# సీఐ అహ్మద్ అలీకి పోలీసు లాంఛనాలతో వీడ్కోలు

**అండగా నిలిచిన విజిలెన్స్ సీఐ ఉమర్**

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా

విధి నిర్వహణలో మృతి చెందిన సున్న సీఐ అహ్మద్ అలీ అంత్యక్రియలు ఏలూరు మండలం గోపన్నపాలెంలో ముస్లిం సంప్రదాయం ప్రకారం పోలీసు లాంఛనాలతో ముగిశాయి. అహ్మద్ అలీ మృతి చెందినప్పటి నుండి విజయవాడ విజిలెన్స్ సీఐ ఉమర్ అక్కడే ఉండి, భౌతికకాయాన్ని స్వగ్రామం గోపన్నపాలెంకు తరలించడం నుండి అంత్యక్రియలు పూర్తయ్యే వరకు పూర్తిగా సహకరించారు.



కుటుంబ సభ్యులకు అండగా నిలిచి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు. విజయవాడ సీపీ, ఇతర ఉన్నతాధికారులు గోపన్నపాలెం చేరుకుని నివాళులర్పించారు. పోలీసు బృందం గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ



వందనం చేసింది. తోటి అధికారి మృతితో చలించిన విజిలెన్స్ సీఐ ఉమర్, మొదటి నుండి చివరి వరకు అండగా ఉండి మానవత్వాన్ని చాటుకున్నారు" అని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కొనియాడారు.

## వట్లూరులో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.



పెదపాడు మండలం వట్లూరు సర్.సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూలు నందు సోమవారం జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు నోట్లో వేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ నులి పురుగులు ఎలా ఏర్పడతాయి అలాగే వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముందుగా అధికారులు అందరూ టాబ్లెట్స్ వేసుకుని చూపించి తరువాత పిల్లలకు వెయ్యడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో 1 నుండి 19 సంవతరాలు లోపు పిల్లలకు, వయస్సు తగ్గట్టుగా బిళ్ళలు మోతాదును తప్పక వేసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్ వాడి కార్యకర్తలు, స్వయంసహాయక బృందాలు, తదితర సిబ్బంది కలిసికట్టుగా నూరుశాతం పిల్లలకు వెయ్యాలన్నారు. ఏ కారణం చేతనైనను పిల్లలు వేసుకోలేని వారికి అక్టోబరు 05వ తేదీన వెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.కె. లక్ష్మీనారాయణ, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి పుల్లయ్య, ఐసిడిఎస్ పిడి పి.శారద, ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.నరేంద్ర కృష్ణ, జిల్లా మేనేజరు బొప్పన నరేష్, మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ భోజనాలతో శ్రామికుల్లో ఉత్సాహం

**గుంపర్రులో ఆటపాటలు.. విజేతలకు చీరల బహుమతులు అందజేత**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



యలమంచిలి, ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తూ పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు తలపెట్టిన ఆత్మీయ భోజనాల కార్యక్రమం సోమవారం యలమంచిలి మండలం గుంపర్రు గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా శ్రామికులకు వివిధ ఆటలు, పోటీలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఆటల పోటీలు, లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలను బహుమతులుగా అందజేశారు. శ్రామికులు ఆటపాటలతో సరదాగా గడుపుతూ ఆనందాన్ని పంచుకున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఫోన్ ద్వారా శ్రామికులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు అండగా నిలుస్తోందని, శ్రామికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. శ్రామికులంతా కలిసికట్టుగా భోజనాలు చేస్తూ ఐక్యతను చాటడం అభినందనీయమన్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, జడ్డు రాజేష్, చిట్టూరిసీతారామాంజనేయులు, ఈతకోట శేషగిరి , బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్, తదితరులు, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# నరసాపురం-విశాఖపట్నం డైలీ ఎక్స్ప్రెస్ రైలు పునరుద్ధరణకు కేంద్ర మంత్రికి వినతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

భీమవరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ని వ్యక్తిగతంగా కలిసి నరసాపురం నుంచి వైజాగ్ కు రెగ్యులర్ గా డైలీ ట్రైన్ నడపాలని కోరుతూ వినతి పత్రం (మెమొరండం) అందజేయడం జరిగింది. వినతి పత్రంలోని ముఖ్యాంశాలు: నరసాపురం, పాలకొల్లు, కోనసీమ ప్రాంత ప్రజలు విశాఖపట్నం వెళ్లడానికి ప్రత్యక్ష డైలీ రైలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్లు గౌరవప్రదంగా ప్రయాణించలేకపోతున్నారు.



కేజీహెచ్ మరియు ఇతర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లే రోగులు, నిడదవోలు, భీమవరం వద్ద రైళ్లు మారాల్సి వచ్చి తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. నరసాపురం, పాలకొల్లు, కోనసీమ నుండి ఆంధ్ర యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, డైలీ బిజినెస్ చేసేవారు, ఆక్వా రైతులు, విశాఖపట్నం లోని పోర్టు, ఫిషింగ్ హార్బర్ ఉద్యోగులు డైలీ రైలు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీ, మరియు నరసాపురం - అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి, పాలకొల్లు క్షీరారామం, పంచారామాలు, మావటూరమ్మ, ఫక్కీలు, కేసర రామలింగేశ్వర, పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి, ద్రాక్షారామం - మాణిక్యాంబ, అన్నవరం సత్యనారాయణ స్వామి, సింహాచలం - సింహాద్రి అప్పన్న, అరకు లోయ వంటి ముఖ్యమైన పుణ్యక్షేత్రాలను కలిపే టూరిజం సర్క్యూట్ గా ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుందని, రైల్వే ఆదాయం కూడా పెరుగుతుందని వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందని తెలిపారు. కావున నరసాపురం - విశాఖపట్నం ఎక్స్ప్రెస్ రైలును తక్షణమే డైలీ రైలుగా పునరుద్ధరించాలని కోరడమైనదని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో జక్కంపూడి కుమార్ లికొల్లి కొండ ప్రసాద్లికాశీరాజులినాగరాజు లిలిచిన్నబాబు లిచాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వున్నారు.

## ఆత్రేయపురం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా కె. సురేష్ కుమార్

-బాధ్యతలు స్వీకరణ అధికారుల ఘన స్వాగత సత్కారం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) సభ్యుల పదవీకాలం ముగియడంతో ఆత్రేయపురం మండల పరిషత్కు ప్రత్యేక అధికారిగా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీడీఓ) కె. సురేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారిగా సోమవారం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పి.వి.ఆర్.కె. రాజు, తహసీల్దార్ ఆర్.డి. రామచంద్రమూర్తి, పరిపాలనాధికారి వి. రామస్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ పరిపాలన, గ్రామీణాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి సూచించారు. మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు పూర్తి సహకారంతో ప్రజాసేవకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**ఆత్రేయపురం జూనియర్ కళాశాలలో**

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను కొత్తపేట డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. సురేష్ కుమార్ పంపిణీ చేసి, విద్యార్థులతో మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లు పాటిస్తే నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, సూపర్వైజర్ నిర్మల కుమారి, ఎంఎల్హెచ్పీ మనోజ్ కుమారి, మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, డివిజనల్ రిసోర్స్ పర్సన్ యు. చంద్రశేఖర్, ఏఎన్ఎం దివ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి పాఠశాలలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమ వారం జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మలకపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుచందన, హెల్త్ అసిస్టెంట్ కిషోర్, ఏఎన్ఎం పద్మజ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, కుమారి, బేబీ పాల్గొని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతులను శుభ్రంగా కడుక్కోవడం, భోజనానికి ముందు, అనంతరం పాటించాల్సిన పరిశుభ్రతా పద్ధతులను ఆరోగ్య సిబ్బంది వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను అందించారు. కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు, ప్రిన్సిపల్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ.




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి దినేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల హైస్కూలు విద్యార్థులకు ఆల్బెండజాల్ మాత్రలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు నులిపురుగుల నివారణపై మరియు ప్రపంచ రాబిస్ దినోత్సవం సందర్భంగా రాబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి దినేష్ ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ ఎన్ పి ఎలిజిబెత్. పి దుర్గా భవాని. ఎస్.కె అమలేశ్వర రావు. ప్రజా ప్రతినిధులు నెక్కంటి ఆదినారాయణ. పెన్మచ్ఛ సత్యనారాయణ రాజు. ఆకుల.బ్రహ్మాజీ నెక్కంటి దుర్గాప్రసాద్ ప్రధానోపాధ్యాయులు జి. జనార్ధన్ రావు. కే. రాజశేఖర్. దాసరి శ్రీనివాస్. ఎమ్. ప్రమీల. వారధి వెంకటరమణ. ఎం ఎల్ హెచ్ పి లు. ఏ ఎన్ ఎం లు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరులో ప్రకృతి వ్యవసాయ స్టాల్ ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు




ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దెందులూరు మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన కల్పించేందుకు సోమవారం ప్రకృతి వ్యవసాయ స్టాల్ ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల సమీపంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు,సహజ సాగు ద్వారా పండించిన పంటల ప్రాధాన్యత,ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో,వ్యవసాయ శాఖ ఏవో, వీఏవో,ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి - సీపీఎం మండల కార్యదర్శి ఎస్. సూరి




ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సూరి మాట్లాడుతూ, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండేలా ఎన్నికల కమిషన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించే విధంగా ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓట్లు విషయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తీసుకున్న ఏకపక్ష వైఖరులు కోట్లాదిమంది భారతీయ జీవితాలను ఓటు హక్కు లేని పౌరులుగా మార్చేస్తున్నాయి గత పది నెలలుగా 14 సార్లు తోటి కమిషనర్లు అభ్యంతరం చెబుతున్నప్పటికీ మోడీ అమిత్ షా మద్దతుతో అనేక అక్రమాలకు మోసాలకు పాల్పడిన ప్రధాన కమిషనర్ దేశం ముందు దోషిగా నిలబడ్డారు కావున వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెంకట చౌదరి, భాస్కర్ రెడ్డి టీ. పెద్దయ్య, కే. నాగభూషణం, ఆదినారాయణ, కుళ్లాయప్ప, జే. పెద్దయ్య తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుత్తికోట చరిత్రపై పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకం: ఎంపీ అంబికా




ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని చారిత్రక గుత్తికోట వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు గుత్తి కోట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. శతాబ్దాల చరిత్రకు, అనేక రాజవంశాల పాలనకు సాక్ష్యంగా నిలిచిన గుత్తికోట మన అనంతపురం జిల్లాకు గర్వకారణం అని అన్నారు. 101 బావులు, 14 ముఖద్వారాలు, సుమారు 16 కిలోమీటర్ల ప్రహరీ, 968 ఎకరాల విస్తీర్ణం, సముద్ర మట్టానికి సుమారు 680 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ అద్భుతమైన కోట మన గొప్ప చారిత్రక వారసత్వానికి ప్రతీక. ఈ సందర్భంగా పురాతన నాణేల ప్రదర్శన, నృత్యాలు, పాటలు, కర్రసాము, కరాటే తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే గుత్తికోట చరిత్రపై పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకంగా ఆనందాన్ని కలిగించింది. గుత్తికోటకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నాను. గుత్తికోటపై పార్లమెంటులో ప్రస్తావించి, త్వరలోనే ఈ చారిత్రక కోటకు ప్రత్యేక పోస్టల్ స్టాంప్ విడుదలయ్యేలా ప్రభుత్వం తరపున ప్రయత్నాలు కొనసాగిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, విద్యార్థులు మరియు పాఠశాలల చిన్నారులకు నా అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి ప్రజలు, అభిమానులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఫిజియోథెరపీ, ఆదర్శ నర్సింగ్ కళాశాలలో "యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహణ..




ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం రూరల్‌లోని శ్రీ వెంకటేశ్వర ఫిజియోథెరపీ, ఆదర్శ నర్సింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన "యువత భవిత కు భరోసా" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఎంపీ అంబికా మాట్లాడుతూ, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన ప్రతిభ, నైపుణ్యాలను నిరూపించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం వైద్య, ఆరోగ్య సేవా రంగంలో ఫిజియోథెరపిస్టులు, నర్సుల సేవలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు తమ విద్యతో పాటు మానవతా విలువలను అలవర్చుకుని సమాజానికి సేవ చేయాలన్నారు. అలాగే జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం మరమ్మతులతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

### ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని గుంత బజారు సమీపంలో ఉన్న ప్రసిద్ధ పురాతన శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పురస్క రించుకొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.తెల్లవారు జాము నుండి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్రనామ అష్టోత్తర శతనా మావళి, లింగాష్టకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మిట్టమల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.శివాలయంలో ప్రతిరోజూ ధూప, దీప, నైవేద్యాలతో విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో పాల్గొన్న: ఎంపీ అంబిక



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని ఖాజీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థినులతో ముచ్చటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, విద్యా సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నాను. అనంతపురం జిల్లాలో మహిళా విద్యకు ఈ కళాశాల అందిస్తున్న సేవలు, విద్యార్థినుల ఆదరణ అభినందనీయం అని అన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు తరగతి గదుల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తాను. ప్రతి విద్యార్థిని తన తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, కష్టపడి చదవాలని సూచించాను. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు కమ్యూనికేషన్, టెక్నాలజీ, ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని, ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని కోరానన్నారు. అలాగే జిల్లాలోని దీజ స్టడీ సర్కిల్‌ను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించాను. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం యువతకు మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఎంతో దోహదపడతాయి. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి అనుగుణంగా అనంతపురం జిల్లాలో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ప్రగతి, అన్నపూర్ణ, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం-జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ప్రజా సమస్యలను వేగంగా, పారదర్శకంగా, నిబంధనల మేరకు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ మందిరంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ఎస్ )రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అర్జీలను నాణ్యతగా పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదు అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం పై నిత్యం పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని డివిజన్ స్థాయి అధికారులు కూడా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే భూసమస్యల పై ప్రత్యేక దృష్టి నిసారించాలని, రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు వివాదాలు రికార్డుల్లోని తప్పులు, విస్తీర్ణవత్యాసాలు తదితర అంశాలపై వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి అర్జీదారులతో నేరుగా మాట్లాడిన తర్వాతే నివేదిక సమర్పించాలని మాట్లాడిన తేదీ సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో మండలస్థాయి అధికారులు ఖచ్చితంగా ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో హాజరుకావాలని పెండింగ్ లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ప్రజల్లో 1100 సేవలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నేటి రోజున సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో కూడిన 497అర్జీలు వచ్చాయి. ఇందులో 255 రెవెన్యూ క్లినిక్ సంబంధించినవి కాగా ఇతర అర్జీలు 252 దాకా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ,రెవెన్యూ అధికారి ఏ. మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లి కార్జున రెడ్డి , ఆనంద్, వెంకటనారాయణ ఆయా శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కాంపిటీషన్‌కు 5 గ్రామాలు ఎంపిక

-: రూ.1 కోటి గ్రాంట్ సాధించే అవకాశం- : పెద్ద ఎత్తున సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకోవాలి- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పీఎం సూర్య ఘర్ పథకం" ద్వారా ప్రతి జిల్లాలో 5,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలను 'మోడల్ సోలార్ విలేజ్'గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఏపీఎస్పీడీసీఎల్ ఎస్.ఈ, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఏ పిడి, నెడ్క్యాప్ అధికారులు, ఎల్డీఎం, డిపిఓలతో మోడల్ సోలార్ విలేజ్ లలో పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ కాంపిటీషన్‌కు జిల్లా పరిధిలోని 5 గ్రామాలు నార్పల, యాడికి, కంబదూరు, రాప్తాడు, ఉరవకొండ గ్రామాలను ఈ పోటీ కోసం ఎంపిక చేశారన్నారు. ఈ రోజు నుండి రాబోయే 3 నెలల పాటు ఈ ఐదు గ్రామాల మధ్య 'సోలార్ కాంపిటీషన్' నిర్వహించబడుతుందని, పోటీ వ్యవధిలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏ గ్రామంలో అయితే అత్యధికంగా సోలార్ రూఫ్‌టాప్ ఇన్స్టాలేషన్లు ఏర్పాటు చేసుకుంటారో, ఆ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం రూ. 1 కోటి రూపాయిల ప్రోత్సాహక నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఈ గ్రామాలలో రాబోయే 3 నెలల పాటు ఎవరు ఎక్కువ చేస్తారో నివేదిక తెప్పించుకోవాలని, నివేదిక ఆధారంగా ఎంఎన్ఆర్ఈ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెనేవబుల్ ఎనర్జీ) ద్వారా 1 కోటి రూపాయల ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఎంపికైన గ్రామం బిల్లులను దశలవారీగా అప్‌లోడ్ చేయడం ద్వారా ఈ నిధులు విడుదలవుతాయన్నారు. ఈ గ్రాంట్ మొత్తాన్ని గ్రామంలోని ఇతర మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్లకు ఉచిత విద్యుత్ అందడంతో పాటు గ్రామానికి రూ. 1 కోటి అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున, ఎంపిక చేసిన ఐదు గ్రామాల (నార్పల, యాడికి, కంబదూరు, రాప్తాడు, ఉరవకొండ) ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి శైలజ, నెడ్ క్యాప్ మేనేజర్ కిషోర్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, డిపిఓ నాగరాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

-విద్యార్థులకు పోరాట స్ఫూర్తిని అందించాలి -పిడిఎస్ యూ ఘన నివాళి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

నేటి తరం యువతకు పోరాట స్ఫూర్తి అవగతం కావాలంటే భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. సర్దార్ భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న అప్పటి పంజాబ్‌లోని లయల్‌పూర్ జిల్లా బంగా గ్రామంలో (ప్రస్తుతం పాకిస్తాన్‌లోని ఫైసలాబాద్ జిల్లా) జన్మించారని తెలిపారు. ఆయన తండ్రి సర్దార్ కిషన్ సింగ్, తల్లి విద్యావతి దేశభక్తి, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ఉన్న కుటుంబంలో భగత్ సింగ్ పెరిగారని, చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటంలోకి అడుగుపెట్టిన భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవోద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. 1931 మార్చి 23న లాహోర్ జైలులో భగత్ సింగ్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందని చెప్పారు. ఆయనతో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు కూడా అదే రోజు ఉరిశిక్ష అమలు చేశారన్నారు. అప్పటికి భగత్ సింగ్ వయస్సు 23 సంవత్సరాలని, కేవలం 23 సంవత్సరాల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ జీవితం, ఆయన ఆలోచనలు,పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులు, యువతకు చారిత్రకంగా ముఖ్యమైన స్ఫూర్తిదాయక అంశంగా నిలిచాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన పోరాటం, ఆయన త్యాగం, ధైర్యం నేటి విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భగత్ సింగ్ ఆశయాలు, జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, అన్యాయాన్ని ప్రశ్నించే చైతన్యం పెంపొందించేలా విద్యా విధానంలో మహనీయుల జీవిత చరిత్రలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థులు, యువత కృషి చేయాలని బాబావలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, అనుదీప్, నాగేంద్ర, లక్ష్మీపతి, మంజునాథ్, నవీన్, దేవరాజు, నందీష్, మహేష్ పాల్గొన్నారు.

## సమైక్యంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం -గణేష్ ఉత్సవ సమితి నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలను గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రశాంతంగా సమైక్యతతో విజయవంతం చేయడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రమణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప, అనంతపురం జిల్లా కార్యదర్శి విశ్వేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. హిందూపురం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల సోమవారం పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి నేతలు మాట్లాడుతూ, ఈ ఏడాది నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో ఎదురైన లోటుపాట్లు, అధికారుల సహకారం, వారి నిర్వాహకులపై ప్రవర్తించిన తీరు, ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి తీసుకునే నిర్ణయాలను పాటిస్తూ ఉత్సవాలను మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, భక్తి మార్గంలో హిందూ సమాజం ఉత్సవాలను నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఇందులో భాగంగా హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు .వై.టి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే గణేష్ ఉత్సవాల్లో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన చారు కీర్తి, త్యాగరాజ్ నగర్‌లోని శ్రీ విశ్వసేన వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో డీజేకు బదులుగా డ్రమ్స్‌తో ఊరేగింపును నిర్వహించి, విగ్రహం త్వరగా ప్రధాన మార్గానికి చేరేలా కృషి చేసి, అదే విధంగా ఉత్సవ కమిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన జర్నలిస్ట్ ప్రదీప్ లను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ప్రతిమ, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిమ్మకాయల రాము, బంగారు చంద్ర, టి కె బాబు, రమేష్ రెడ్డి, జె పి కే రాము, రామాంజనేయులు వివిధ వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రోత్సాహంలో కడపకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు ..!

- కళలు--సంస్కృతి ద్వారా పర్యాటక అభివృద్ధికి డా. శ్రీధర్ చెరుకూరికి పర్యాటక అత్యుత్తమ అవార్డు
- పర్యాటకులకు అనుకూలమైన బస్ టెర్మినల్‌గా పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు ఎక్సలెంట్ అవార్డు
- గండికోట పర్యాటక అభివృద్ధి.. పులివెందుల టూరిస్ట్ ఫ్రెండ్లీ బస్టాండ్‌కు గుర్తింపు
- గండికోటను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక చర్యలు
- అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:: గండికోటలో సమగ్ర పర్యాటక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు, పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌ను పర్యాటకులకు అనుకూలంగా తీర్చిదిద్దిన నిర్వహణకు రాష్ట్రస్థాయి అవార్డులు లభించడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి దక్కిన గౌరవమని జిల్లా కలెక్టర్, జిల్లా పర్యాటక మండలి చైర్‌పర్సన్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని మంజీరా కన్వెన్షన్ హాలులో.. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, ఎపిటిడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి కళలు – సంస్కృతి ద్వారా పర్యాటక ప్రోత్సాహం విభాగంలో పర్యాటక అత్యుత్తమ అవార్డును అందజేశారు. అదే కార్యక్రమంలో 2025--26 సంవత్సరానికి ఉత్తమ పర్యాటక అనుకూల బస్ స్టాండ్ విభాగంలో పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు పర్యాటక శాఖ అత్యుత్తమ అవార్డు లభించింది. పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ. ప్రేమ్ కుమార్, సంబంధిత ఆర్టీసీ అధికారులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యాటక రంగ అభివృద్ధి, చారిత్రక వారసత్వ పరిరక్షణ, ప్రకృతి అందాల ప్రాచుర్యం, సాహస పర్యాటకానికి ప్రోత్సాహం, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. గండికోటను కేవలం ఒక చారిత్రక ప్రదేశంగా కాకుండా వారసత్వం, ప్రకృతి, సాహసం, సంస్కృతి కలయికగా ఉన్న అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పర్యాటక శాఖతో పాటు వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గండికోట అభివృద్ధిలో భాగంగా ఎస్ఏఎస్‌సీఐ పథకం కింద సుమారు రూ.19 కోట్లతో వివిధ మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. 16 కిలోమీటర్ల రెండు వరుసల రహదారి, 24 గంటల విద్యుత్, తాగునీటి సౌకర్యం, పర్యాటకుల సహాయ కేంద్రాలు, లోయ వీక్షణ ప్రదేశాలు, వెలుగులతో కూడిన కోట మార్గాలు, ప్రజా సౌకర్యాల సముదాయాలు, గుర్రపు స్వారీ వంటి సదుపాయాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు. గండికోటలో సాహస పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాతి గోడలెక్కడం, తాళ్లతో దిగడం, తాడుపై ప్రయాణం, కయాకింగ్ వంటి సాహస క్రీడలను అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ తెలిపారు. నదీతీర గుడారాల వసతి, నక్షత్ర వీక్షణ, సూర్యోదయ యోగా, కొండ ప్రాంతాల్లో మార్గదర్శక పర్యటనలు వంటి కార్యక్రమాలతో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మైలవరం జలాశయం పరిసరాల్లోనూ జల క్రీడలు, పర్యావరణ అనుకూల వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ – గండికోట మధ్య కారవాన్ పర్యాటక సేవలు, పర్యాటక వసతుల అభివృద్ధి, దప్పర్ల – మైలవరం ప్రాంతాల్లో పర్యావరణ అనుకూల వసతులు, పడవ విహార కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు గండికోట పర్యాటక ప్రాధాన్యతను మరింత పెంచుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో పెన్నా నది లోయపై రోప్‌వే, అద్దాల వంతెన, ఆకాశ వంతెన, బంగీ జంపింగ్, హాట్ ఎయిర్ బెలూనింగ్ వంటి మరిన్ని ఆకర్షణలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**గండికోట ఉత్సవం ద్వారా దేశవ్యాప్త ప్రచారం..**

2026 జనవరి 11 నుంచి 13 వరకు నిర్వహించిన గండికోట ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ద్వారా గండికోటకు దేశవ్యాప్త ప్రచారం కల్పించామని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఉత్సవంలో ప్రముఖ కళాకారుల సంగీత ప్రదర్శనలు, ధ్వని–వెలుగు కార్యక్రమాలు, లేజర్ ప్రదర్శనలు, పరామోటార్ విహారం, హెలికాప్టర్ విహారాలు వంటి కార్యక్రమాలు నిర్వహించామని, వేలాది మంది పర్యాటకులు పాల్గొన్నారని చెప్పారు. దీనివల్ల స్థానిక కళాకారులు, వ్యాపారులు, హోటళ్లు, ఆహార విక్రయదారులకు ఆదాయంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో స్థానిక ప్రజల భాగస్వామ్యానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గండికోటలో ప్రవేశ రుసుము, వాహనాల పార్కింగ్ రుసుముల వసూళ్లను క్రమబద్ధీకరించి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2024 సెప్టెంబరు నుంచి 2026 జనవరి వరకు 1,75,935 మంది పర్యాటకులు, 16,544 వాహనాలు నమోదై రూ.58.40 లక్షల ఆదాయం సమకూరిందని, ఇందులో 80 శాతం పర్యాటక ప్రాంత అభివృద్ధికి, 20 శాతం గండికోట గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యాటకుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పర్యాటక పోలీసు కేంద్రం, సీసీ కెమెరాలు, ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సేవల అనుసంధానం వంటి చర్యలు చేపట్టామని, భారత పురావస్తు శాఖతో సమన్వయంతో చారిత్రక కట్టడాల పరిరక్షణ పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు.

**పర్యాటకులకు సౌకర్యవంతమైన బస్టాండ్.. పులివెందులకు మరో గుర్తింపు**

పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు లభించిన రాష్ట్రస్థాయి అవార్డు కూడా ప్రయాణికులకు అందిస్తున్న మెరుగైన సౌకర్యాలకు గుర్తింపుగా నిలిచిందని కలెక్టర్ తెలిపారు. బస్ టెర్మినల్‌లో 225 మంది కూర్చునే సదుపాయం, 95 బెంచీలు, నిరీక్షణ మందిరం, 13 మరుగుదొడ్లు, రెండు ఆహార విక్రయ కేంద్రాలు, విచారణ కేంద్రం, ఆటో సౌకర్యం వంటి వసతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నిరంతర పరిశుభ్రత, 26 చెత్త బుట్టల నిర్వహణ, 15 సమాచార సూచికలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్, ప్రత్యేక మరుగుదొడ్డి వంటి సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. పులివెందుల బస్ టెర్మినల్ నుంచి 26 ప్రధాన మార్గాలకు వివిధ రకాల బస్సు సర్వీసులు నడుస్తున్నాయని, పట్టణ పరిధిలో ప్రయాణికులకు సులభంగా రవాణా అందుబాటులో ఉండేలా షేర్ ఆటో సౌకర్యం కూడా ఉందని వివరించారు. ప్రయాణికుల భద్రత కోసం 55 సీసీ కెమెరాలతో 24 గంటల నిఘా, భద్రతా సిబ్బంది, ఆర్వో ప్లాంట్ ద్వారా ఉచిత సురక్షిత తాగునీరు, ఎల్ఈడీ దీపాలతో నిరంతర వెలుగు, విచారణ కేంద్రంలో ప్రథమ చికిత్స పెట్టె వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. టికెట్ కౌంటర్లు, క్యాంటీన్‌లో నగదు రహిత చెల్లింపుల సదుపాయాన్ని కల్పించడంతో పాటు ప్రజా ప్రకటన వ్యవస్థ ద్వారా బస్సుల రాకపోకల సమాచారాన్ని ప్రయాణికులకు అందిస్తున్నామని చెప్పారు.

**అధికారులు, క్షేత్రస్థాయిమీ సిబ్బందికి కలెక్టర్ అభినందనలు..**

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి లభించిన రెండు రాష్ట్రస్థాయి అవార్డులు ఒక్కరి కృషికి దక్కినవి కాదని, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేసిన సమష్టి కృషికి లభించిన గుర్తింపని డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. గండికోటలో పర్యాటక వసతుల అభివృద్ధి నుంచి పర్యాటకుల భద్రత, పరిశుభ్రత, వారసత్వ పరిరక్షణ వరకు బాధ్యతగా పనిచేస్తున్న పర్యాటక శాఖ అధికారులు, పులివెందుల బస్ టెర్మినల్‌ను పర్యాటకులకు అనుకూలంగా నిర్వహిస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తున్న సిబ్బంది అంకితభావం వల్లే పర్యాటకులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో వచ్చిన ఈ గుర్తింపు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి మరిన్ని ఉత్తమ అవార్డులను జిల్లాకు సాధించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ కడప జిల్లాను చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి, సాహస, పర్యావరణ, గ్రామీణ పర్యాటకానికి సమగ్ర కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ రెండు అవార్డుల ద్వారా జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు

# పిఎండిఎస్ వేసి ఎల్నీనో ప్రభావం నుండి ఉద్యాన పంటలను కాపాడుకుందాం

ప్రజాభూమి,పులివెందుల

ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సహించడంతోపాటు భూమి సజీవంగా ఉంచేందు కు పీఎండ్స్ విధానాన్ని అవలంభించాలని ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ యామినిలత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామం లో ఎద్దుల వెంకటరామిరెడ్డి ఆపిల్ తోటలో పిఎండిఎస్ వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. 5 రకాల. ప్రధాన పంటలు 18 నుంచి 25 రకాల బయోడైవర్సిటీ పంటలు కొన్ని విత్తనాలు సీడ్ పెలటైజేషన్ చేసి మరికొన్ని విత్తనాలు బీజామృతం తో విత్తన శుద్ధి చేసి లైన్ సోయింగ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం యామినీ



లత మాట్లాడుతూ ఏన్నినో ప్రభావం నేపథ్యంలో భూమిలో తేమశాతం, ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ , స్థూల పోషకాలు అందించడం కోసం జీవవైద్యాన్ని కాపాడేందుకు పిఎండిఎస్ సాగు చేపట్టడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు ఎకరాకు 25 నుంచి 30 రకాలు నవధాన్య విత్తనాలను సాగు చేసి భూమిని ఏడాది పొడవునా పంటలతో కప్పి ఉంచాలని సూచించారు. పి ఎం డి ఎస్ 45 రోజుల నుంచి పశువుల మేతగా ఉపయోగించుకోవడం వల్ల పశువులు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మంచి పోషక విలువలతో కూడిన పచ్చి మేత గా ఉపయోగపడుతుంది అని తెలిపారు. పాల ఉత్పత్తి పెరిగి వెన్న శాతం కూడా పెరుగుతుంది వివిధ రకాల పంటల పేర్లు , భూమిలో ఉండటం వలన నేల గుల్ల భారీ మృదువుగా తయారై వర్షపు నీటిని పట్టి ఉంచే గుణాన్ని పెంపొందించుకుంటుంది అన్నారు. భూమిలో సాయిల్ ఆర్గానిక్ కార్బన్ శాతం పెరిగి పంటకు కావాల్సిన అన్ని రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు అందుబాటులో ఉంటాయి అందువల్ల ప్రతి రైతు ఖాళీ గా ఉన్న భూములో పిఎండిఎస్ వేసి ఎల్నీనో ప్రభావాన్ని అధికమించాలని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, వి హెచ్ ఎ దీపక్ , ఐ సి ఆర్ పి ఎస్ లక్ష్మీదేవి, మునిలక్ష్మి, పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం

**- మండలంలో దాదాపు 2,500 గృహాలకు రిజిస్ట్రేషన్లు**

**- అధికారులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించిన టిడిపి నేతలు**

ప్రజాభూమి, వేంపల్లె

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు చేపడుతోందని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి తెలిపారు. టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాల మేరకు సోమవారం స్థానిక పట్టణంలోని రామలింగయ్య కాలనీలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబాలు, ఇళ్లకు సంబంధించిన వివరాలను సేకరించారు. వేంపల్లె మండల పరిధిలో దాదాపు 2,500 గృహాలకు రిజిస్ట్రేషన్లు చేయించి అర్హులైన పేదలకు ఇళ్లపై హక్కు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రామముని రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్లకు అవసరమైన వివరాలను సేకరించి ఈ నెల 30వ తేదీలోగా నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను కోరినట్లు చెప్పారు. తక్కువ ఖర్చుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు పేద కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రామముని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, నాయకులు జబిబుల్లా, బాలప్రతాప్, సాయి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి,ఉపాధి,శిక్షణా శాఖ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాకు విశేషణ స్పందన లభించింది.ఈ జాబ్ మేళాలో 11 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్ మేళాకు 150 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుగాక అందులో 68 మంది వివిధ ఉద్యోగాలకు ఎన్నికయ్యారు ఎన్నికైన వారికి కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి,డైరెక్టర్లు వెంకటసుబ్బారెడ్డి, నీరజ,ప్రిన్సిపాల్ మునీశ్వరయ్య, నరేష్ కుమార్, శ్రీకాంత్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల చెల్లింపులో గందరగోళం తగదు - చాగలేటి భాస్కర్

**రెండు భాగాలుగా చెల్లింపు విధానాన్ని వెనక్కి తీసుకోవాలి**

**- పాత విధానాన్నే కొనసాగించాలి**



ప్రజాభూమి, పులివెందుల

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రెండు భాగాలుగా చెల్లించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పింఛన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, అది లబ్ధిదారుల సామాజిక భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన హక్కు అన్నారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఈ నెల 22న జారీ చేసిన మెమో ద్వారా ఎన్ఎస్ఏపీ కింద కేంద్ర వాటాను డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలో జమ చేసి, మిగిలిన రాష్ట్ర వాటాను నగదు రూపంలో ఇంటి వద్ద అందించే విధానానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు.పింఛన్ మొత్తం తగ్గించడం లేదని ప్రభుత్వం చెబుతున్నా రెండు భాగాలుగా, రెండు పద్ధతుల్లో చెల్లించడం వల్ల వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో గందరగోళం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా ఒంటరిగా జీవించే వృద్ధులు, వికలాంగులు బ్యాంకులో జమయ్యే మొత్తాన్ని తెలుసుకోవడం, నగదు తీసుకోవడంలో ఇబ్బందులు పడతారన్నారు.ప్రస్తుత మొత్తాన్ని ఒకేసారి, పారదర్శకంగా అందించే పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## మాధవరం-1 వాసి డాక్టర్ ఎం.పి. నరసింహకు ప్రతిష్ఠాత్మక వైద్య పురస్కారం

**-ఇండియన్ మెడికల్ అవార్డ్స్--2026లో ఉత్తమ వైద్య నిపుణుడిగా గుర్తింపు..**

**-అభినందించిన స్థానిక ప్రజలు**




ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం మాధవరం–1 గ్రామానికి చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ మేరువ పెంచల నరసింహకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ మెడికల్ అవార్డ్స్–2026 పురస్కారం లభించింది. తిరుపతికి సంబంధించిన శ్రీ మారుతి హాస్పిటల్లో వైద్యం అందిస్తున్న ఆయనకు 'ఉత్తమ వైద్య ప్రాక్టీషనర్ విభాగంలో ఈ పురస్కారం దక్కింది. చెన్నైలో సెప్టెంబరు 27 ఆదివారం నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో డాక్టర్ ఎం.పి. నరసింహకు నిర్వాహకులు పురస్కారం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, అంకితభావంతో కూడిన సేవలను అందిస్తున్నందుకు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు. మాధవరం–1 గ్రామానికి చెందిన డాక్టర్ నరసింహ జాతీయ స్థాయి వైద్య పురస్కారం అందుకోవడం పట్ల స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. స్వగ్రామానికి చెందిన వైద్యుడు వైద్య రంగంలో ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడం గ్రామానికి గర్వకారణమని వారు పేర్కొంటూ డాక్టర్ నరసింహకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇప్పటికే సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల ప్రజలకు ప్రతి రెండవ ఆదివారం మాధవరం–1 బస్టాండు నందు నిరుపేదలకు వైద్యం అందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని స్దానికులు ఆకాంక్షించారు.

## స్మార్ట్ కిచెన్‌తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రతి విద్యార్థికి కడుపునిండా రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖ అధికారి అరుణ–2, ఏపీఎం సుజాత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్మార్ట్ కిచెన్ సెంటర్‌ను వారు పరిశీలించి, ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అరుణ మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్ట్ కిచెన్ సెంటర్ ద్వారా మండలంలోని 30 ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు నెలలోమండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్మార్ట్ కిచెన్ ద్వారా భోజనం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నేడు ఎస్ఎంసీ ఎన్నికలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ–2) అరుణ తెలిపారు. సోమవారం సిద్ధవటంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎస్ఎంసీ సభ్యులను ఎన్నుకునేందుకు ఎన్నికల ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వివాదాస్పదంగా ఉన్న పాఠశాలల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలలో జరిగే ఎస్ఎంసీ ఎన్నికల్లో పాల్గొని, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు.

## నెలల తరబడి వీధిలైట్లు వెలగక ప్రజల అవస్థలు

**– అధికారుల స్పందన కోసం మాధవరం–1 గ్రామస్థుల ఎదురుచూపు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం–1 గ్రామపంచాయతీలో వీధిలైట్లు పనిచేయకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యస్.సి కాలనీ, రామక్రిష్ణాపురం, మాధవరం–1 పలువీధుల్లో అనేక నెలలుగా లైట్లు వెలగక రాత్రివేళ గ్రామం చీకటిమయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్ల సమస్యపై అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ, స్థానిక పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణలో ఉన్నప్పటికీ కనీస మౌలిక వసతులపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రివేళ చీకటి కారణంగా ప్రమాదాల ముప్పుతో పాటు దొంగలు, విషపురుగుల బెడద కూడా ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి పనిచేయని వీధిలైట్లను మరమ్మతు చేసి వెలిగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపైన పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిని వివరణ కోరగా రెండు రోజుల్లో తయారుచేపిస్తామని తెలిపారు.

## జన సైనికులారా ఎన్నికలకు సిద్ధం కండి

**- రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్**

**పులివెందులలో కేటాయించిన వార్డుల్లో జనసేన గెలుపు ఖాయం**

ప్రజాభూమి, పులివెందుల

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జన సైనికులు సిద్ధం కావాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు.సోమవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో, కడప పార్లమెంట్ కోఆర్డినేషన్ టీం సభ్యులు జీవీ రమణ, పంద్రా రంజిత్ కుమార్ సమక్షంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తమకు కేటాయించిన వార్డుల్లో బరిలోకి దిగుతుందన్నారు. పోటీ చేసేందుకు కార్యకర్తలు ఉత్సాహంగా ఉండాలని, ప్రజలు జనసేనకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, పోటీ చేసిన వార్డుల్లో గెలుపు తథ్యమన్నారు.కలిసికట్టుగా అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, కార్యకర్తకు అధిష్టానం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జగదీష్, ఉమర్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 29 సెప్టెంబరు 2026


## సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏల ర్యాలీ




ప్రజా భూమి ప్రతినిధి

శ్రీ కాళహస్తి టౌన్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని విఆర్ఏలు శ్రీకాళహస్తి పట్టణంలోని రామసేతువంతెన నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు, సిపిఎం, నాయకులు మద్దతు తెలియజేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మధ్యల ,బాలగురవయ్య , సిఐటియు నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీలుగా వీఆర్ఏలను నియమించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించిన రాష్ట్రంలోని వీఆర్ఏలు అంతా కలిసి విజయవాడలోనీ సీఎం కార్యాలయాన్ని ముట్టడిచ్చి నిరాహార దీక్షలు చేసి తమ సంస్థలు పరిష్కరించుకునే అంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు సిఐటియు నాయకులు గురవయ్య, సి. రమణయ్య, దుర్గాప్రసాద్, వెంకటేసు, మురళి , శివ,తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతమ్మ పార్థిదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ యాదవ్ తల్లి పద్మావతమ్మ ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజి సర్వన కుమార్,యోగానందా లీలా రమేష్ చెంచయ్య శరవణ మున్నా గోరా పటాన్ పరిద్ విజయ్ కుమార్ రెడ్డి రాజేంద్ర సాదిక్ తదితరులు ఉన్నారు.

## భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్రబృందం




ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో భారత స్వాతంత్రోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలి, అన్యాయం పట్ల ఎదురు తిరగాలి, ధర్మంతో కూడిన సమాజాన్ని నిర్మించాలి అనే నినాదంతో దేశం కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి, అంతేకాకుండా యువతలో చైతన్యం నింపడం కోసం తన ప్రాణాలు పోయినాకైనా యువతలో మార్పు వస్తుందేమోనని తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మన దేశంలోనీ యువత కోసం ప్రాణాలర్పించినటువంటి గొప్ప ధైర్యవంతులని ఆయనను ప్రతి ఒక్కరు కూడా స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం కృషి చేయాలని నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, ఆరిఫ్, మనీ, నవీన్, దివాకర్, చందు వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట శారద, నారాయణ గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకర మలుపుకు పరిష్కార దిశగా కీలక అడుగు దండి నరేంద్ర

### వేలవేడు -- ముచ్చివోలు మలుపు ప్రమాదకరం



ప్రజా భూమి ప్రతినిధి

శ్రీ కాళహస్తి టౌన్

ప్రజా సమస్య వేలవేడు--ముచ్చివోలు రహదారిలోని సుమారు 200 మీటర్ల ప్రమాదకర ఘాట్/మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సగటున రెండు వారాలకు ఒక ప్రమాదం, నెలకు సుమారు రెండు ప్రమాదాలు, సవత్సం –నికి 24 ప్రమాదాలు నమోదవుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

అధికారుల స్పాట్ విజిట్: ఈ సమస్యపై గత వారం ఆర్ అండ్ బి డి ఈ రాంబాబు మరియు అధికారులతో చర్చించిన అనంతరం, ఈరోజు ఆయన బృందంతో కలిసి ప్రమాదకర మలుపును స్వయంగా పరిశీలించారు స్థానిక ప్రజలు, వాహనదారులు తమకు ఎదురైన ప్రమాద అనుభవాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణ భద్రతా చర్యలు ప్రమాదాలను వెంటనే తగ్గించేందుకు ప్రతిపాదించిన చర్యలు మలుపుకు ఇరువైపులా సుమారు 75 మీటర్ల ముందే, ఒక్కో అడుగు వెడల్పుతో 5 వరుసల థిక్ స్టడ్స్ ఏర్పాటు ప్రమాదకర మలుపు/కోణాల వద్ద అదనంగా సుమారు 80 మీటర్ల హార్డ్ క్రాష్ బ్యారియర్స్ ఏర్పాటు. ముఖ్యంగా వాహనాలు రోడ్డు అదుపుతప్పి కింద ఉన్న పొలాల్లోకి పడిపోకుండా ఈ భద్రతా చర్యలు రక్షణగా నిలుస్తాయి. శాశ్వత పరిష్కారం సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రమాదకర మలుపును మరింత విస్తరించి, రహదారి అలైన్‌మెంట్‌ను మెరుగుపరచాల్సి ఉంటుంది. దీనికి అవసరమైన భూసేకరణ, రహదారి విస్తరణ, నిర్మాణ పనులు, రోడ్ మార్కింగ్స్, సైన్ బోర్డ్స్ తదితర అంశాలపై ఆర్ అండ్ బి డి ఈ రాంబాబు మరియు ఆయన బృందం అవసరమైన కొలతలు తీసుకుని ఖర్చు అంచనాలను సిద్ధం చేసి, సంబంధిత అధికారుల అనుమతుల కోసం సమర్పించనున్నారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యత సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, తక్షణ చర్యలకు ముందుకు వచ్చిన ఆర్ అండ్ బి డి ఈ రాంబాబుకి మరియు ప్రస్తుతం డబుల్ రోడ్ పనులు చేపడుతున్న మునిరాజారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జనసేన నాయకులు దండి నరేంద్ర. ప్రజల ప్రాణ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత --- ఇదే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత. ప్రజల భాగస్వామ్యం: ఈ స్పాట్ విజిట్‌లో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని, ఈ మలుపు వద్ద జరిగిన ప్రమాదాలు, తాము ఎదుర్కొన్న ఇబ్బందులను అధికారులకు వివరించారు. ప్రజా సమస్యను గుర్తించడం మాత్రమే కాదు...సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా అడుగులు వేయించడమే మా మా ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని జనసేన నాయకులు దండి నరేంద్ర పేర్కొన్నారు.”

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకం..మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

- నాయుడుపేటలో ఘనంగా ‘శ్రీ బాలాజీ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్’ ప్రెస్ క్లబ్ ప్రారంభం
- ప్రజలకు, ప్రభుత్వానికి నడుమ అనుసంధానకర్తలు జర్నలిస్టులే.. మాజీ ఎంపీ నెలవల
- నిజాయితీ, నిర్భయ పాత్రికేయంతోనే సమాజ హితం సాధ్యం: ప్రెస్ క్లబ్ వేదికగా ప్రముఖుల పిలుపు
- జర్నలిస్టుల సంక్షేమానికి, హక్కుల సాధనకు నిరంతరం అండగా ఉంటా.. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం హామీ
- ప్రజా సమస్యల పరిష్కారంలో విలేకరుల వేదిక ప్రాధాన్యం అభినందనీయం.. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని తిరుపతి మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.నాయుడుపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రెస్‌క్లబ్ భవనాన్ని ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమాచార వారధులుగా విలేకరులు పనిచేస్తారని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాలు, గొంతు వినిపించుకోలేని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 1980ల కాలంలో నాయుడుపేటలో సుమారు 15 వేల మంది ఓటర్లు మాత్రమే ఉండేవారని, పారిశ్రామిక అభివృద్ధి, పట్టణ విస్తరణ కారణంగా ప్రస్తుతం జనాభా లక్ష దాటిందని ఆయన గుర్తుచేశారు. పట్టణంలో ఓటర్ల సంఖ్య 50 వేలకు పైగా పెరిగిందన్నారు. తిరుపతి, నెల్లూరు వంటి ప్రధాన నగరాల తరహాలో నాయుడుపేటలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.సమాజ నిర్మాణంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎంతటి ఉన్నతమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తారో, ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు కూడా అంతే బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తారని నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఏదైనా సరే వాస్తవాలను ఆధారంగా చేసుకుని వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజా సమస్యలను నిజాయితీగా, నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సంక్షేమానికి తమవంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇతర మౌలిక వసతులు కల్పించే అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు.టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలపై ప్రెస్‌క్లబ్ వేదికగా ఐక్యంగా పోరాడాలని సూచించారు.నాయుడుపేట నుంచి తిరుపతి పార్లమెంట్ స్థాయి వరకు ఎదిగిన నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కుటుంబం ఎల్లప్పుడూ మీడియా ప్రతినిధులకు అండగా ఉంటుందని అన్నారు.విలేకరులు ప్రచురించే వార్తలను ప్రజాప్రతినిధులు సద్విమర్శలుగా స్వీకరించి, వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అవధానం సుధీర్ పేర్కొన్నారు.టీడీపీ పట్టణ కమిటీ తరఫున నూతన ప్రెస్‌క్లబ్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.పోలేరమ్మ దేవస్థానం చైర్మన్



నాన్నబాల సుబ్బారావు మాట్లాడుతూ నెలవల కుటుంబానికి జర్నలిస్టులంటే ప్రత్యేక గౌరవం, అభిమానం ఉందన్నారు.ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లి, వాటి ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, జర్నలిస్టుల మధ్య నమ్మకమైన వాతావరణం ఉండాలని నాన్నబాల సుబ్బారావు అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వాస్తవికంగా ప్రజలకు చేరవేయడంలో మీడియా మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. టీడీపీ పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జి నిత్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన శ్రీ బాలాజీ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం ఈ వేదిక ఉపయోగపడాలని అన్నారు.సీనియర్ నాయకుడు పసుల గంగా ప్రసాద్ మాట్లాడుతూ నాయుడుపేటలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రెస్‌క్లబ్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు ఐకమత్యంతో ఉంటూ తమ హక్కుల సాధనకు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.సమాజ హితం కోసం ఎల్లప్పుడూ వాస్తవాధారిత వార్తలను మాత్రమే ప్రజలకు అందించాలని పసుల గంగా ప్రసాద్ కోరారు. ప్రజల పక్షాన నిలబడి నిష్పాక్షికంగా పనిచేసినప్పుడే జర్నలిజానికి మరింత గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా బాధ్యతను ప్రతి జర్నలిస్టు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వార్త చంద్రరాజు, ఉపాధ్యక్షులు గల్లా శ్రీనివాసులు, అడ్వకేట్ ధారా రవి, సీనియర్ టిడిపి నాయకులు ఎస్ జె రాజేష్ అడ్వకేట్ మేర్లపాక శ్రీనివాసులు, మైలారి రాజశేఖర్, బీసీ నాయకులు జులపాటి మస్తాన్, జి.వి.ఆర్.నాయుడు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.కమిటీ సభ్యులు ధారా అరుణ్, నెలవల చంద్రశేఖర్, కురుగొండ రమేష్, కావ్య, వెంకీ, ఎన్.ఎం. బాబు, అరిగెల ప్రసాద్, తడుకు చందు, మావుదూరు చిరంజీవి, శ్రావణ్ మరియు జిల్లా కమిటీ అధ్యక్షులు అరవ జయపాల్ ఎం హరి కె హరిబాబు తదితరులు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- మా వెంట నడిచే కార్యకర్తలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోము
- జనసేన లో ఉన్న పాత తరం నాయకులను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తాం - మిద్దెల హరి, సత్ర వాడ ప్రవీణ్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఆవిర్భవించిన జనసేన పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆ పార్టీ నియోజకవర్గ నేత మిద్దెల హరి పేర్కొన్నారు. సోమవారం ఆయన సత్రవాడ ప్రవీణ్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన లక్ష్యాలు, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి తాము స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తాను నిరూపిస్తామని స్పష్టం చేశారు. అందుకు తగ్గట్లుగా పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ కార్యకర్తలను సమన్వయం చేసుకుని కూటమి నేతల సహకారంతో రానున్న ఎన్నికలకు



సమాయత్తమవుతామని వివరించారు. తమ వెంట నడిచిన కార్యకర్తలను వైసిపి నేతలు ఇబ్బంది పెట్టాలని చూస్తే తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. త్వరలో జనసేనాని పవన్ కళ్యాణ్ బహిరంగ సభ శ్రీకాళహస్తిలో ఉంటుందనీ, ఆ సందర్భంగా వైసీపీ నుంచి భారీ ఎత్తున వలసలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రశ్నించడం, అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ బాటలో తాము నడుస్తామనీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కలిసి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ముని రమణయ్య కుమారుడు సత్ర వాడ ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ సిద్ధాంతల కోసం నేనొక యువకుడిగా జనసేన పార్టీ సైనికుడిగా పార్టీకి పనిచేస్తానని వెల్లడించారు. అంతకుముందు ఇద్దరు నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని నగిరి వీధిలోని మిద్దెల హరి యువసేన కార్యాలయం నందు అభిమానులు భారీ ఎత్తున బాణా సంచి కాల్చి నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జయ దేవన్ గిరి, తమ్మినేని వెంకటేశ్వర్లు తిరుపతి పార్లమెంటు జనసేన పార్టీ పరిశీలకులు, కె.వి.రమణ, గంజి వెంకటేష్, బండి రమేష్, ఈగ హరి, కరుణాకర్, పాలసెట్టి నరసింహులు, బొజ్జ ప్రభాకర్, ధావాల గిరి, చల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూముల సమస్యలు పరిష్కరించాలి

### అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసిన బీజేపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి,

వాకాడు

వాకాడు మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు పేదలకు భూములపై హక్కులు కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం వాకాడు మండల తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్‌లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వల్లి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా నాయకులు పనబాక కోటేశ్వరరావు, పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి సూచనల మేరకు ‘జనతా వారధి’ కార్యక్రమంలో భాగంగా అధికారులను కలిసి ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ముఖ్యంగా మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు అధికంగా ఉన్నారని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఫారెస్ట్ పోరంబోకు, రెవెన్యూ భూములను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన పేదలను గుర్తించి వారు సాగు చేసుకునే విధంగా ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరినట్లు చెప్పారు.అనేక ప్రాంతాల్లో పేద ప్రజలు కొంతకాలంగా భూములను సాగు చేసుకుంటున్నారని, ఒక్కొక్కరి ఆధీనంలో ఉన్న భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతలను నిర్ధారించాలని కోరారు. పేదలకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వల్లి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంపీడీవో సాయి ప్రసాద్‌ను కలిసి మండలంలోని గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులను, మండల ప్రజా పరిషత్‌కు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో గ్రామాల్లో త్రాగునీరు, వీధిలైట్లు, రహదారులు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రజలకు నిత్యజీవితంలో ఇబ్బందులు కలిగించే చిన్నచిన్న అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యతగా చేపట్టి గ్రామాల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను కోరినట్లు వల్లి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా వాకాడు మండల అధ్యక్షుడు ఇరుగు శ్రీనివాసులు, బీజేపీ నాయకులు లచ్చి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే అరెస్ట్ చేయాలి -కాంగ్రెస్ పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు లభించే హక్కు ఓటు హక్కుని అటువంటి ఓటు హక్కుని ఎస్ ఆర్ ఐ కార్యక్రమం ద్వారా కొన్ని లక్షల ఓట్లు తొలగిస్తున్నటువంటి చర్యను సహచర ఎలక్షన్ కమిషనర్లు తప్పుపడుతున్న ఏకపక్ష ధోరణితో ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ అవలంబిస్తున్నటువంటి చర్యలు ప్రజాస్వామ్య బద్ధమైనటువంటి కావని, కావున వారిని వెంటనే అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజయవాడ నందు గల ఎలక్షన్ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే అరెస్ట్ చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నేతలు.డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశము నందు రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సినటువంటి ఎన్నికల ప్రక్రియను నేడు ఈవీఎం మిషన్ ద్వారా ఎన్నికలు జరుపుతూ నేడు ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోవు ఎలక్షన్ల నందు వారికి అనుకూలంగా ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని రూపకల్పన జరిపి దేశం మొత్తం మీద కొన్ని లక్షల ఓట్లను తొలగించడం హేయమైన చర్యని దీనికి ప్రధాన కారకుడు అయినటువంటి భారతదేశ ముఖ్య ఎన్నికల అధికారి అయినటువంటి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగితే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందని. నేటి ప్రభుత్వాలు వాటికి బిన్నంగా కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని రూపకల్పన జరిపి ప్రజల ప్రాథమిక హక్కు అయినటువంటి ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడలీ పెట్టువంటిదని, ఇటువంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసయ్య, కార్యదర్శి ఇళయరాజా,గోపి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్,జిల్లా పరిపాలన కమిటీ చైర్మన్ రత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ,స్పోర్ట్స్ సెల్ చైర్మన్ బాబు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,నాగలాపురం మండలం అధ్యక్షులు షణ్ముగం,సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు శ్వేత,దొరవారిసత్రం మండలం మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయ వంతం చేయాలి

## -బ్రహ్మోత్సవాలలో టీటీడీ ఏర్పాట్లపై 95% పైగా సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు : టీటీడీ అదనపు ఈవో

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమ లలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పా ట్లపై ఆయన టీటీడీ జేఈవో ప్రభల గోపీనా థ్, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఈ ఏడాది అధిక మాసం కారణంగా రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, సాలకట్ల బ్రహ్మోత్సవా లు పూర్తయిన నేపథ్యంలో కేవలం 17 రోజుల వ్యవధిలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో వివిధ విభాగాల పనితీరుపై సేకరించిన ఫీడ్‌బ్యాక్, చెక్‌లిస్ట్ లను విభాగాల వారీగా సమీక్షించి, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దడంతోపాటు మరింత మెరుగైన సమన్వయం కోసం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో అన్నప్రసాదం, విద్యుత్ అలంకరణ, పుష్పాలంకరణతోపాటు పలు విభాగాల్లో 95 నుంచి 98 శాతం వరకు సంతృప్తి వ్యక్తమైనట్లు తెలిపారు. ఇదే అనుభవంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పూర్తిస్థాయి లో సెలవులు ఉండటం వల్ల గత బ్రహ్మోత్స వాలతో పోలిస్తే మరింత మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల భక్తుల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకుని అదనంగా సుమారు 20 శాతం భక్తుల రాకను అంచనా వేస్తూ అన్నప్రసాదం, అవసరమైన సామగ్రి, ప్రొక్యూర్‌మెంట్, స్టాకింగ్, రవాణా, లాజిస్టిక్స్ తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



**సామాన్య భక్తులకు ప్రాధాన్యం**

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ దర్శన సమయాలను తగ్గించేందుకు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని అదనపు ఈవో తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులలో రోజుకు సగటున సుమారు 73 వేల మంది భక్తులు మూలమూర్తి దర్శనం చేసుకున్నారని, అయినప్పటికీ సరైన ప్రణాళికతో దర్శనానికి వేచి ఉండే సమయాన్ని చాలా వరకు తగ్గించగలిగామని చెప్పారు. సాధారణంగా 5 నుంచి 8 గంటలు, గరిష్ఠంగా 10 గంటలలోపు దర్శనం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సామాన్య భక్తుల సర్వదర్శనానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వీఐపీ, ప్రివిలేజ్ దర్శనాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న పిల్లలు, శ్రీవాణి, ఎస్‌ఈడీ తదితర దర్శనాల విషయంలో అవసరమైన నియంత్రణలు చేపట్టినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి కొన్ని దర్శనాలను తగ్గించడం లేదా రద్దు చేయడం ద్వారా సర్వదర్శన భక్తులకు వేచి ఉండే సమయాన్ని తగ్గించే విధానాన్ని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ కొనసాగించనున్నట్లు చెప్పారు. మూలమూర్తి దర్శనంతోపాటు వాహనసేవలను కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించే అవకాశం కల్పించేందుకు రెండింటినీ సమన్వయం చేస్తూ మ్యాన్‌పవర్, ఇతర వనరులను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

**భద్రత, వర్షాలపై ప్రత్యేక దృష్టి**

జిల్లా పోలీసు యంత్రాంగంతో మరోసారి సమన్వయ సమావేశం నిర్వహించి భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయనున్నట్లు తెలిపారు. టీటీడీ విజిలెన్స్ విభాగం ద్వారా ఊరేగింపులు, వాహనసేవల నిర్వహణను మరింత క్రమబద్ధీకరించి, నిర్ణీత టైమ్‌లైన్ ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట్ల ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలను వినియో గించుకునేలా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అక్టోబర్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వర్షాల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా సమగ్ర ప్రణాళికలో చేర్చినట్లు తెలిపారు.

**ఎస్‌వీబీసీ ప్రసారాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్ష**

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల తోపాటు ఎస్‌వీబీసీ ప్రత్యక్ష ప్రసారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాదనీరాజనం కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాల అధికారులతో అంశాల వారీగా చర్చించినట్లు తెలిపారు. ప్రతి విభాగం తమ అవసరాలు, సమస్యలు, గత బ్రహ్మోత్సవాల అనుభవాలు, తదుపరి ఉత్సవాల్లో చేయాల్సిన మెరుగుదలలను సమావేశంలో వివరించిందని, వాటిపై చర్చించి సమన్వ యంతో పనిచేసేలా ఏకాభిప్రాయం సాధించి నట్లు చెప్పారు.

భక్తులు టీటీడీ సమాచారాన్ని అనుసరించాలి

తిరుమలలో భక్తుల సంఖ్య, వాహనాల రాక, పార్కింగ్, అన్నప్రసాదం, భద్రత తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ ఎప్పటికప్పుడు అధికారిక సమాచా రాన్ని విడుదల చేస్తుందని అదనపు ఈవో తెలిపారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ తదితర అధికారిక వేదికల ద్వారా అందించే సమాచారాన్ని భక్తులు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారిక సమాచారానికి అనుగుణంగా భక్తులు తమ ప్రయాణాన్ని, దర్శన ప్రణాళికను రూపొందించుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రత, ఆధ్యాత్మిక వాతావరణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని విభాగాలు టీమ్‌వర్క్‌తో పనిచేసి నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీలోని వివిధ విభాగాల అధికారులు, పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చర్చి ఎదుట బ్రాందీ షాప్.. భక్తులకు ఇక్కట్లు !

## రాత్రివేళ రోడ్డుపైనే మద్యం సేవిస్తున్న మందుబాబులు -- ట్రాఫిక్ సమస్యలతో ప్రజల అవస్థలు

## షాపును తక్షణం మార్చాలని ఎక్సైజ్ సీఐకి జేమ్స్ లూథరన్ చర్చి కమిటీ వినతి

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద ఉన్న బ్రాందీ షాపు కారణంగా ప్రజలు, చర్చికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేమ్స్ లూథరన్ చర్చి కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చర్చి ప్రధాన మార్గానికి ఎదురుగానే మద్యం దుకాణం ఉండటంతో రాత్రి వేళల్లో కొంతమంది మద్యం సేవిస్తూ రోడ్డుపైనే గుమిగూడుతున్నారని, దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద ఉన్న మద్యం దుకాణానికి ఎదురుగా ఎస్‌ఏఎల్‌సీ చర్చి ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చర్చికి వెళ్లేందుకు ఉన్న సిమెంట్ రోడ్డుపైనే రాత్రి వేళల్లో మద్యం సేవించడం, అక్కడే గుంపులుగా ఉండటం వల్ల చర్చికి వచ్చే వారికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా కార్యక్రమాల సమయంలో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోందని వివరించారు.

రోడ్డుపైనే మద్యం సేవిస్తున్నారంటూ ఫిర్యాదు

మద్యం దుకాణం పరిసరాల్లో కొంతమంది మద్యం కొనుగోలు చేసి అక్కడే సేవిస్తున్నారని, ఫలితంగా రహదారిపై రాకపోకలకు ఆటంకం కలుగుతోందని కమిటీ సభ్యులు తెలిపారు. వాహనాలను రోడ్డుపక్కన నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. చర్చికి వచ్చే ప్రజలు ఇదే మార్గం గుండా వెళ్లాల్సి ఉండటంతో అసౌకర్యానికి గురవుతున్నారని, రాత్రి సమయంలో కుటుంబాలతో వెళ్లే వారికి ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు. ప్రజల రాకపోకలకు, ప్రార్థనా స్థలానికి ఇబ్బంది కలగకుండా మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి మరో అనువైన ప్రాంతానికి మార్చాలని కోరారు.



ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం

ఈ సమస్యపై జేమ్స్ లూథరన్ చర్చి కమిటీ సభ్యులు సోమవారం ఉదయం వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద మద్యం దుకాణం కొనసాగడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, షాపును అక్కడి నుంచి మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రజల ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు, చర్చి పరిసరాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కమిటీ సభ్యులు కోరారు.

**నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం**

చర్చి కమిటీ సభ్యులు అందించిన వినతిని స్వీకరించిన ఎక్సైజ్ సీఐ సమస్యను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, మద్యం దుకాణం నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పల్లె ప్రగతికి ఎన్డీయే కూటమి బాటలు -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన గ్రామీణాభివృద్ధిని గాడిలో పెట్టి, పంచాయతీ రాజ్ ద్వారా బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం పల్లె ప్రగతికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.

**దార్శనికుల నాయకత్వంలో పల్లె ప్రగతి పరుగులు**

గతంలో నిర్లక్ష్యానికి గురైన పల్లె ప్రగతిని పరుగులు పెట్టిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత సియం చంద్రబాబు నాయుడు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దార్శనిక నాయకత్వంలో రేపు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లె పండుగ 3.0 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది గ్రామ పంచాయతీలలో సుమారు 11,085 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ పద్దతిలో ప్రారంభించనున్నారని కొనియాడారు. పైన పేర్కొన్న 11,085 వేల కోట్ల రూపాయలలో 5,391 కోట్లు కేంద్ర ప్రభుత్వం వాటాగా, 5,694 కోట్లు రాష్ట్ర వాటాగా వ్యయం చేయనున్నట్లు తెలిపారు. వీబీ--జీ రామ్ జీ కింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రూ.3,800 కోట్లు, నాబార్డ్, సాస్కీ, ఇతర నిధులతో రూ.2,000 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

**గ్రామీణ రహదారులకు పునరుజ్జీవనం**

పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ధ్వంసం అయిన గ్రామీణ రోడ్లను పునరుజ్జీవింప చేయడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి, 2,700 వందల కోట్ల రూపాయల వ్యయంతో 6,000 కిలోమీటర్ల సిసి రోడ్లు, 7,550 కోట్ల రూపాయల వ్యయంతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉదయగిరిలో రేపటి కార్యక్రమం ద్వారా శ్రీకారం చుడుతున్నదని కొనియాడారు. పాడి రైతులకు అండగా గ్రామీణుల ఆర్థిక ప్రగతికి మూల స్థంభం అయిన పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేసేలా సుమారు 300 కోట్ల రూపాయలు వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో 22,000 మినీ గోకులాలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్మాణం చేస్తున్నదని తెలిపారు.



**ఉద్యానవనాలకు ఊతం ఇన్స్తా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 225 కోట్ల వ్యయంతో ఉద్యానవన శాఖ ద్వారా ఏపీ ప్రభుత్వం యాభై వేల ఎకరాలలో తోటల పెంపకానికి శ్రీకారం చుడుతూ, వెయ్యి కిలోమీటర్ల మేజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నారని తెలిపారు. రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గ్రామాలలో పంచాయతీ భవనాలు, రచ్చబండలు,బస్ షెల్టర్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు పూల శేఖర్, పసుపులేటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నెరవేర్చింది

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు శ్రీకాళహస్తి ఎమ్మార్వోని కలిసి ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట తదితర ప్రాంతాలకు నివాస ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయమని 22వ వార్డు ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి, 23వ వార్డు ఇంచార్జ్ నాగమల్లి దుర్గాప్రసాద్, 24 వ వార్డు ఇంచార్జ్ బీమాల మునికృష్ణ, మరియు తెదేపా నాయకులు వజ్రం కిషోర్, వినయ్ కుమార్ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో తో సమావేశమయ్యారు. ఎమ్మార్వో ఆ ప్రాంత ప్రజల సమస్యలను పూర్తిగా విన్న తర్వాత సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే చెప్పారని మా సిబ్బంది ద్వారా సర్వే చేయించి అర్హులు అందరికీ నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గెడిపూడి విజయ్ కుమార్ కూడా ప్రజలకు ఇంటి పట్టాలు ఇప్పించాలని సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట తదితర ప్రాంతాలలో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వారి సొంత ఇంటి కలను నిజం చేయవలసిందిగా ఎన్నికల ప్రచారంలో ఆ ప్రాంత ప్రజలు సుధీర్‌రెడ్డికి విన్నవించారు. సుధీర్ రెడ్డి గెలిచిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత సమస్యలను గురించి మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే దయతో, కృషితో ఈరోజు ఈ ప్రాంత ప్రజల కల నిజమవుతున్నందుకు ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# విద్యుత్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విషాదం

## 20 అడుగుల ఎత్తు నుంచి కిందపడి గణేష్ మృతి.. కుటుంబంలో విషాదం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల పరిధిలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా అదుపుతప్పి సుమారు 20 అడుగుల ఎత్తు నుంచి కిందపడటంతో గణేష్ (40) మృతి చెందాడు. ఈ విషాద ఘటన వాకాడు మండలం కొండూరుపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభంపై పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ గణేష్ తలకిందులుగా కిందపడటంతో తలకు తీవ్ర గాయమై, అధికంగా రక్తస్రావం జరిగినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే గణేష్ ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గణేష్ మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా రోదించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు ఉన్నట్లు తెలిసింది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న గణేష్ మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న వాకాడు పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ పనులు చేసేటప్పుడు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా విద్యుత్ స్తంభాలు ఎక్కడం ప్రాణాలకే ప్రమాదకరమని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.



# కుల వివక్షను ఎదుర్కొన్న ధైర్యశాలి గుర్రం జాషువా జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
సమాజంలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అవమానాలు, కుల వివక్షను ధైర్యంగా తన రచనల్లో ప్రశ్నించిన మహనీయుడు గుర్రం జాషువా అని డాక్టర్ ఆర్.బి వాణిశ్రీ తెలిపారు. సోమవారం ఎస్.వి. ఏ ప్రభుత్వ కళాశాల, శ్రీకాళహస్తిలో తెలుగులో ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన జాషువా జయంతి సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ గుర్రం జాషువా తన కవిత్వాన్ని సామాజిక మార్పుకు ఒక సాధనంగా ఉపయోగించారని తెలిపారు.. జాషువా సమాజంలోని అసమానతలను ప్రశ్నించారని, సమానత్వం, స్వేచ్ఛ, మానవత్వం,అస్పృశ్యత నిరసన మొదలైన విలువలతో రచనలు చేసిన జాషువా ధన్యజీవి అన్నారు..కులం, మతం, ఆర్థిక స్థితి ఆధారంగా మనుషుల మధ్య భేదం ఉండకూడదని జాషువా తన రచనల ద్వారా చాటి చెప్పారని ఇతర వక్తలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ టి.గంగారామ్, అధ్యాపకులు డాక్టర్ కట్టా సుబ్బారావు, డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ జి.హన్న, డాక్టర్ పరంధామయ్య తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు...

# రేబీస్‌పై అవగాహన పెంచాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు సోమవారం 'ప్రపంచ రేబీస్ దినోత్సవం-2026' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, 'కలిసి ఉంటే మరింత బలం' (స్ట్రింగర్ టుగెదర్) అనే నినాదంతో రేబీస్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుక్క కాటుకు గురైన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా తగిన వైద్య సహాయం పొందాలని సూచించారు. సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా రేబీస్ బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ పి. జితేంద్రతో పాటు వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుంటాం: దివ్యారామంలో వాకర్స్ ప్రతిజ్ఞ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ దివ్యారామం నందు వాకర్సు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు తాము కృషి చేస్తామని ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేంద్ర కుమార్ చేస్తున్న అక్రమాలను అడ్డుకుంటామని చేశారు. నరేంద్ర మాట్లాడుతూ భగత్ సింగ్కు మనం ఇచ్చే నివాళి ప్రజాస్వామ్యాన్ని కాపాడట మేనని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రమాణం చేయించా రు. ఎన్నికల కమిషన్ చేస్తున్న అక్రమాలను అడ్డుకుంటామని, భగత్ సింగ్ స్ఫూర్తితో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని, భారత లౌకిక తత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, హేమంత్, దశరధి రామిరెడ్డి, ఈశ్వర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# తిరుమల శ్రీవారి గొడుగులకు తిరుపతిలో ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల వాహన సేవలో వినియోగించే గొడుగులను ప్రతి ఏడాది చెన్నై నుంచి ఫోవైనీ అలివేలు మంగమ్మ అండ్ ట్రస్ట్ నిర్వాహకులు గోపాల కృష్ణ ఈదయ చంద్రం నిరంజన్ ద్వారా 9 గొడుగులు గత 11 సంవత్సరాలుగా తీసు కువస్తున్నారు. ఈ గొడుగులు పాదయాత్ర సోమవారం తిరుపతికి చేరుకోవడంతో స్థానిక గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వ్యూహలక్ష్మి ఆలయం వద్ద స్థానిక భక్తులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తిరుమలకు తరలించారు. ఈ పూజాది కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, పొనగంటి భాస్కర్ ,టీటీడీ మాజీ బోర్డ్ మెంబర్ పోకల అశోక్ కుమార్, , కూటమి నాయకులు, సరిత నాగరాజు, ఊకా విజయ్ కుమార్, వరప్రసాద్, ఎస్వీఎం వెంకటేష్, రాజమోహన్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజారెడ్డి, మణికంఠ, వాసు లోక ప్రభాకర్ నాయుడు, కరుణాకర్ రెడ్డి, పార్థసారథి, భక్తులు పాల్గొన్నారు.



# దువ్వూరు చెంచు కృష్ణారెడ్డి మృతి - కొండూరులో అంత్యక్రియలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల పరిధిలోని కొండూరు గ్రామానికి చెందిన దువ్వూరు చెంచు కృష్ణారెడ్డి మృతి చెందారు. ఆయన వాకాడు మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డికి పెద్దనాన్న. చెంచు కృష్ణారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతితో కొండూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహానికి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కొండూరు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బంధువులు, స్నేహితులు, అభిమానులు అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించనున్నారు.



# స్వర్ణాంధ్ర 2047-నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యంగా ముందుకు సాగాలి- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

ప్రజా భూమి రిపోర్టర్ రిపోర్టర్ నాయుడుపేట. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేరవేస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ సమగ్ర ప్రగతి కోసం రూపొందిస్తున్న 'నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్' అమలులో అధికారులు పూర్తి అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు.సోమవారం సూళ్లూరుపేటలోని శేష సాయి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి అన్ని శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో దేవేందర్ రెడ్డి,డీఎస్పీ చెంచు బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి శాఖ పనితీరును, పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించి, 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌కు అనుగుణంగా ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడాలని,పారిశ్రామిక,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు,మహిళలకు పూర్తి రక్షణ కల్పించేలా నిరంతర నిఘా ఉంచాలని డీఎస్పీ కి సూచించారు. భూ వివాదాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆర్డీవో కి, రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని స్పష్టం చేశారు. పట్టణాలు,గ్రామాల్లో పారిశుధ్య లోపం లేకుండా మురుగు కాలువల పూడికతీత,తడి-పొడి చెత్త సేకరణ పనులను సమర్థవంతంగా నిర్వహించాలని,పరిశుభ్రమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.



నియోజకవర్గంలోని ప్రతి ఆవాస ప్రాంతానికి నిరంతరం స్వచ్ఛమైన మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని,లీకేజీలు,పైపులైన్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత విభాగాలకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతుల కొరత రాకుండా రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో,డీఎస్పీ తోపాటు నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో ఈ ఛాంప్స్ విభాగానికి చెందిన గ్రేడ్ 1 విద్యార్థులు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా స్వయంగా తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల్లో చిన్న వయసు నుంచే ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించడమే ఎస్.ఎల్.సి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఎస్.ఎల్. సి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా వివరించడం ద్వారా వారి ప్రతిభను మరింతగా వెలికితీయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం శ్రీనివాసులు, ఆర్.ఐ కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ గాయత్రి, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, హైస్కూల్ ఇన్‌చార్జ్ కేదార్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఒ సర్ సురేష్తో పాటు 45 మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ఐ అండర్--19 యోగా పోటీల్లో ఆర్కే వ్యాలీ విద్యార్థుల సత్తా

**- 12 మందిలో 11 మందికి ప్రథమ స్థానాలు.. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత**

ప్రజాభూమి, వేంపల్లె



ఎస్‌జీఎఫ్ఐ అండర్--19 జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ విద్యార్థులు సత్తా చాటారని ఆర్కే వ్యాలీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. కడపలోని హెవెన్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెప్టెంబర్ 27న నిర్వహించిన బాలబాలికల అండర్--19 యోగా పోటీల్లో ఆర్‌జీయూకేటీ--ఆర్‌కే వ్యాలీ తరఫున 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 11 మంది ప్రథమ స్థానాలు, ఒకరు ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ స్థానాలు సాధించిన 11 మంది విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ అండర్--19 రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. ఒకే సంస్థకు చెందిన 12 మంది విద్యార్థుల్లో 11 మంది ప్రథమ స్థానాలు సాధించడం విశేషమని తెలిపారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా శిక్షకులు అశోక్, శ్రీదేవిలను ఆర్కే వ్యాలీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవి కుమార్, డీన్ డి. రమేష్, ఫైనాన్స్ ఆఫీసర్ జి. రమేష్, డీఎస్‌డబ్ల్యూ వెంకటేష్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛ రథం, బిన్ బ్యాగ్‌పై అవగాహన

### - చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రలకు అందించాలి

### - ఎంపీడీవో కె. శివారెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

మండలంలోని తిమ్మారెడ్డిగారిపల్లిలో సోమవారం స్వచ్ఛ రథం, బిన్ బ్యాగ్ వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో కె. శివారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శోభారాణి పాల్గొని చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లలోని వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి క్లాప్ మిత్రలకు అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో కె. శివారెడ్డి కోరారు. స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ నాయక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

### - భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి కావాలి

### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

దేహం కంటే దేశం మిన్న అని భావించి దేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్దార్ భగత్ సింగ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ అంటూ ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భారతమాత విముక్తి కోసం 23 ఏళ్ల చిన్న వయసులో ఉరికంబం ఎక్కి భగత్ సింగ్ అమరుడయ్యారని అన్నారు. భగత్ సింగ్ స్వాతంత్ర్య సమరయోధుల్లో అగ్రగణ్యుడని, ప్రభావవంతమైన విప్లవకారుడని పేర్కొన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్.. విప్లవం వర్ధిల్లాలి అనేది భగత్ సింగ్ నినాదమని తెలిపారు. భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి కావాలని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, వెంకటేశు, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు రాష్ట్రస్థాయి పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు

### దేశంలోనే ఆదర్శంగా నిలిచిన టెర్మినల్ - వైఎస్ జగన్ హయాంలో ఎయిర్ పోర్ట్ తరహాలో నిర్మాణం

ప్రజాభూమి, పులివెందుల




పర్యాటకులకు అనువైన సౌకర్యాలతో ప్రయాణికుల ఆదరణ పొందుతున్న పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. 2025-26 సంవత్సరానికి ఉత్తమ పర్యాటక అనుకూల బస్ స్టాండ్ విభాగంలో పర్యాటక శాఖ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేసింది.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలోని మంజీరా కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ. ప్రేమ్ కుమార్, సంబంధిత అధికారులు ఈ అవార్డును అందుకున్నారు.వైఎస్ జగన్ హయాంలో సకల సౌకర్యాలతో ఎయిర్ పోర్ట్‌ను తలపించేలా నిర్మించిన ఈ టెర్మినల్‌ను 2022 డిసెంబర్ 24న వైఎస్ జగన్ ప్రజలకు అంకితం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద బస్ టెర్మినల్‌గా, దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోంది.ఒకేసారి 225 మంది ప్రయాణికులు కూర్చునేలా 95 బెంచీలు, దివ్యాంగులు సులువుగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రయాణికుల భద్రతకు 55 సీసీ కెమెరాలతో 24 గంటల నిఘా, భద్రతా సిబ్బంది పర్యవేక్షణ ఉంది. ఆర్వో ప్లాంట్ ద్వారా ఉచిత సురక్షిత తాగునీరు, ఎల్ఈడీ దీపాలతో నిరంతర వెలుగు, విచారణ కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచారు. టికెట్ కౌంటర్లు, క్యాంటీన్‌లో నగదు రహిత చెల్లింపులు, ప్రజా ప్రకటన వ్యవస్థ ద్వారా బస్సుల రాకపోకల సమాచారం అందిస్తున్నారు. 26 ప్రధాన మార్గాలకు సర్వీసులు, పట్టణంలో షేర్ ఆటో సదుపాయం ఉంది.రాష్ట్రస్థాయి అవార్డు లభించడంపై పట్టణ ప్రజలు, వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో నిర్మించిన ఈ బస్టాండ్‌కు అవార్డు రావడం పులివెందులకు గర్వకారణమని తెలిపారు.

# నులిపురుగుల నివారణతో రక్తహీనతకు పరిష్కారం

### బి.ఎన్. కండ్రిగ మండలంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి మింగించారు. ఆరోగ్య శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కలుషిత ఆహారం కలుషిత నీరు చేతులను శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం బహిరంగ మలవిసర్జన వంటి కారణాల వల్ల నులిపురుగులు, కొంకి పురుగులు, ఏలికపాములు బద్దెపురుగులు పిల్లల శరీరంలోకి ప్రవేశించి రక్తహీనతకు దారితీస్తాయి. ఈ క్రిములు పిల్లలు తీసుకునే ఆహారంలోని పోషకాలను గ్రహించడం వల్ల వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. రక్తహీనత కారణంగా పిల్లల్లో ఎదుగుదల మందగించడం కడుపునొప్పి, నీరసం, తరచూ అనారోగ్యానికి గురికావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను నివారించి పిల్లలను ఆరోగ్యంగా ఉంచవచ్చని వివరించారు. ఆగస్టు 25న నిర్వహించిన కార్యక్రమానికి హాజరుకాలేకపోయిన లేదా అనారోగ్య కారణాలతో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు సెప్టెంబర్ 5న మళ్లీ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. పిల్లలు ఆహారం తీసుకునే ముందు, మలవిసర్జన అనంతరం, మట్టిలో ఆడుకున్న తర్వాత, పొలం పనుల నుంచి వచ్చిన తరువాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అలాగే బహిరంగ మలవిసర్జనను నివారించడం, పరిశుభ్రత పాటించడం, కలుషితమైన లేదా పాడైన ఆహారాన్ని తీసుకోకుండా ఉండడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ సి పురం ప్రత్యేక అధికారిణి గా గంగాభవాని బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం



రామచంద్రపురం మండల ప్రత్యేక అధికారిణి గా గంగాభవాని ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలోని ప్రత్యేక అధికారిణి ఛాంబర్ లో ఆమె బాధ్యతలు చేపట్టారు. సెప్టెంబర్ 22 కి మండల ప్రజాపరిషత్ పాలకవర్గం పదవి కాలం పూర్తి కావడంతో, తిరుపతి జిల్లా డి ఎల్ డి వో గా పనిచేసే గంగాభవానిని ఆర్ సి పురం ప్రత్యేక అధికారిగా నియమించారు.. గతంలో గంగాభవాని ఆర్ సి పురంలో ఎంపీడీవో గా పనిచేసిన అనుభవము కలదు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పులిరాం సింగ్, ఏవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు తేజోవతి, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది కీర్తి, ఢిల్లీ బాబు లు శాలువతో సన్మానించి, పుష్పగుచ్చాని అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రపురం మండలంసి. రామాపురం పంచాయతీ లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి సతీమణి పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు రామాపురం తెలుగు దేశం పార్టీ నాయకులు సి రామాపురం ప్రధాన కూడళ్లలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు బాణాసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం అన్న దానం చేసారు కొట్టే నరసింహారెడ్డి, కొల్లగుంట ముని రామిరెడ్డి, కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, నెల్లేపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి,తిమ్మాపురంవెంకట కృష్ణారెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనంజయ రెడ్డి, కొర్లగుంట మోహన్ రెడ్డి, చంద్రగిరి రంజిత్ కుమార్ రెడ్డి, గొడుగు చింత సుబ్రహ్మణ్యం రెడ్డి,వల్లేటి బాబు రెడ్డి,సదుం శోభన్ బాబు, రాజారెడ్డి, నాయకులు అభిమానులు, కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొన్నారు

## పార్లపల్లి పంచాయతీలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ.. టీడీపీలోకి 150 మంది నాయకులు, కార్యకర్తల చేరిక

ప్రజా భూమి ప్రతినిధి : బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పార్లపల్లి పంచాయతీకి చెందిన చెల్లమాంబపురం, తిమ్మ భూపాలపురం, పార్లపల్లి, గ్రామంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 150 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తగా పార్టీలో చేరిన వారిని ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ విధానాలకు ఆకర్షితులై తాము టీడీపీలో చేరినట్లు చేరికైన నాయకులు తెలిపారు. పార్లపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి , మండల అధ్యక్షుడు చెంచు రామానాయుడు కండువాలు కప్పి స్వాగతం పలికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మీకుఅండగా ఉంటుందని తెలియజేశారు




## ఆర్కే వ్యాలీలో గేట్, జామ్-2027పై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటీ-ఏపీ, ఆర్కే వ్యాలీ క్యాంపస్ లోని ఉన్నత విద్య, పోటీ పరీక్షల సెల్ ఆధ్వర్యంలో గేట్, జామ్-2027పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 300 మందికి పైగా విద్యార్థులు ప్రత్యక్షంగా, 500 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్, మాజీ గేట్ ఛైర్మన్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ రాయల విద్యార్థులకు గేట్, జామ్ పరీక్షల ప్రాముఖ్యత, ఉన్నత విద్య, పరిశోధన, వృత్తి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డా. పెనుగొండ రవికుమార్, విద్యార్థి సంక్షేమ డీన్ జి. వెంకటేష్, సెంట్రల్ ఆర్అండ్‌డీ డీన్ డా. బి. కొండారెడ్డి, ఉన్నత విద్య, పోటీ పరీక్షల సెల్ కోఆర్డినేటర్ డా. ఎం. భాస్కరయ్య, ఫ్యాకల్టీ సభ్యుడు మదన్ మోహన్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

పోలవరం 11

మంగళవారం 29 సెప్టెంబరు 2026

## రాజవొమ్మంగిలో జిల్లా, మండల స్థాయి పాస్టర్స్ కార్యవర్గ ఎన్నికలు

ప్రజాభూమి ప్రతినిధి–రాజవొమ్మంగి



రాజవొమ్మంగి మండల పరిధిలోని పాస్టర్ వై. సత్యప్రకాష్ మందిరంలో జిల్లా, మండల స్థాయి పాస్టర్స్ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిస్సీ కుమార్, జకరయ్య, విక్టర్ ఇమ్మానుయేల్, సాల్మన్ రాజ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నిస్సీ కుమార్, జనరల్ సెక్రటరీగా జకరయ్య, రీజనల్ చైర్మన్‌గా విక్టర్ ఇమ్మానుయేల్, రీజనల్ వైస్ చైర్మన్‌గా సహనసాగర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా కె. నవీన్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీగా వై. సత్యప్రకాష్, రీజనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఆనంద్ కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు పాస్టర్లు అభినందనలు తెలిపారు. క్రైస్తవ సమాజ అభివృద్ధి, పాస్టర్ల సంక్షేమం, ఐక్యతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి రాజవొమ్మంగి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 150 మంది పాస్టర్లు హాజరయ్యారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.

## గంగవరం మండలం నెల్లిపూడి టు జగ్గంపేట





ప్రజా భూమి ప్రతినిధి–గంగవరం

నెల్లిపూడి టు జగ్గంపేట ఒక బస్సు ఉండటం వల్ల స్కూల్ పిల్లలకి కాలేజ్ స్టూడెంట్స్ కి మహిళల కు జనాలందరికీ ఇబ్బంది పడుతున్నారు బస్సులో కాళీ లేక ఒక బస్సు కారణంగా సరిగ్గా ఆటోలు ఏమీ తిరగక పోవడం వల్ల జనాలందరూ బస్సు డోర్ లో వేలాడుతున్నారు వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారు రాకకోకలు ఇబ్బంది కలుగుతుంది ఇంకో బస్సు వేయాల్సిందిగా ప్రజలందరూ కోరుకుంటున్నారు నెల్లిపూడి టు ముల్లేరు జగ్గంపేట వెళ్లడానికి ఒక బస్సు రావడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు ఆటోలు కానీ బళ్ళు గాని సరిగ్గా తిరగవు ప్రజలందరూ కోరుకునేది ఇంకో బస్సు కావాలని అడుగుతున్నారు స్కూల్ పిల్లలకు కాలేజ్ స్టూడెంట్స్ కి ప్రజలందరికీ ఒక బస్సు వల్ల ఇబ్బంది పడడం కాలేజ్ స్టూడెంట్స్ టైం కి వెళ్లకపోవడం జరుగుతుంది మొల్లేరు టు మల్లిసాల రాజపూడి స్కూల్ పిల్లల ఇబ్బంది పడుతూ వెళ్తున్నారు దీని కారణంగా ఇంకో బస్సు కావాలని అడుగుతున్నారు.

## వడ్డిగూడెం1లో అంగన్వాడి ఉత్సవం కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం1 లోని అంగన్వాడీ సెంటర్ వద్ద సి. డీ.పీ.ఓ వి.మల్లిక ఆధ్వర్యంలో సోమవారం అంగన్ వాడి ఉత్సవం కార్యక్రమంను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు పి ఎం ఎం వి వై, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, సాక్ష్య అంగన్వాడీలు, ఇలా అందిస్తున్నారు అని అంగన్వాడి వక్కర్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో బి.జే పి జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి మాట్లాడుతు అర్హత ఉన్న ప్రతి గర్భిణీ, బలింత తల్లి, తల్లిని లేదా తండ్రిని కూడా కోల్పోయిన పిల్లలు కేంద్ర ప్రభుత్వం అందిస్తు న్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, భాలింతలు, గ్రామస్థులు , కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ ఆకు కార్మికులకు డబ్బులు వెంటనే చెల్లించాలి

### ఏ ఎస్ పి డిమాండ్

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం.



మండలంలోని అటవీశాఖ అధికారుల సమావేశానికి విచ్చేసినటువంటి డిఎఫ్ ఓ రవీంద్రనాథ్ రెడ్డి కి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. 2026 సంవత్సరానికి సంబంధించిన, బీడీ ఆకుల సేకరించిన కార్మికులకు ఇంత వరకు రావాల్సిన డబ్బులు చెల్లించలేదు విఆర్ పురం మండలంలో 8 గ్రామాలు వెంకంపాలెం, తుష్టివారి గూడెం, నూతిగూడెం, పెద్దమటపల్లి, గుర్రంపేట, అన్నవరం మొద్దుల గూడెం, చొక్కనపెల్లి గ్రామ ప్రజలకు ఇంతవరకు బీడీ ఆకు సేకరించినటువంటి గిరిజన కార్మికులకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా అటవీ శాఖ అధికారులు చెల్లించ లేకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా రావాల్సిన ఆకుల బోనస్ డబ్బులు కూడా త్వరలో అందించగలరని డిఎఫ్వో ని కోరారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందని ఈ రెండు వారాల్లో బీడీ ఆకు కార్మికులకు చెల్లిస్తామని చెప్పడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారు జిల్లా కన్వీనర్ పాయం లక్ష్మణరావు, డివిజన్ కన్వీనర్ కారం రవికుమార్, కల్లాదారులు మడకం సుబ్బారావు, కుంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకానికి రెండు మూగజీవులు మృతి.

ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి.

చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో కల్లేపల్లి వెంకటేశ్వరరావు(పుల్లయ్య) భద్రాచలం గ్రామానికి చెందిన పామాయిల్ తోటలో కల్లేపల్లి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కాపలాదారుడుగా ఉంటున్నాడు తనకు చెందిన గేదెలను ఆ తోటలో మేపుకుంటూ ఉన్నాడు. సోమవారం గేదెలు తోటలో ఉన్న ట్రాన్స్ఫారంను కొమ్ములతో రెండు గేదలు సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే గేదలు విద్యుత్ షాక్కు గురై మృతి చెందడం జరిగింది. అప్పు చేసుకుని కొన్న రెండు గేదెలు కొనుక్కొని ఆ తోటలో మేపుకుంటున్న గేదలు విద్యుత్ రూపంలో మృతి చెందటంతో సర్వేపల్లి వెంకటేశ్వరరావు సభ్యులు గెలిపిస్తున్న సంఘటన చేసి సూపర్లను పెట్టించాయి. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

### మోటార్ సైకిల్ యాత్రను, అక్టోబర్ 5న

# చింతూరు ఐటీడీ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం






పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, పునరావాసం, పరిహారం, పోడు భూముల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న మోటార్ సైకిల్ యాత్రను మరియు ముగింపు సందర్భంగా 5వ తేదీన చింతూరులో జరిగే ప్రదర్శన, ఐటీడీ ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం వి.ఆర్.పురం మండలంలోని సంతలో అదేవిధంగా రేఖపల్లి మెయిన్ సెంటర్లో సీపీఎం బృందం షాపు షాపుకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం. రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేక కుటుంబంగా గుర్తించి, కటాఫ్‌తో సంబంధం లేకుండా ప్రత్యేక ప్యాకేజీ, పరిహారం అందించాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తిస్థాయి పరిహారం చెల్లించడంతో పాటు, గతంలో హామీ ఇచ్చిన రూ.10 లక్షల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. తప్పుడు సర్వేలు చూపించిన లేడార్ సర్వేను ప్రామాణికంగా చూడకుండా మరల వాస్తవ సర్వేలను జరిపి మండలంలో ముంపు గురవుతున్న గ్రామాలను గుర్తించి మొదటి దశలోనే ఆర్ అండ్ కల్పించాలని డిమాండ్ చేశారు. చింతూరు కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య సదుపాయాలు కల్పించి, ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వరదలతో ప్రతి ఏటా తీవ్రంగా నష్టపోతున్న ప్రాంతాల ప్రజలకు సమగ్ర వరద సహాయం, సురక్షితమైన ఎత్తైన ప్రాంతాల్లో పునరావాస వసతులు కల్పించాలని, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చింతూరు కేంద్రంగా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జీవో నంబర్ 3ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. వి.ఆర్.పురం మండలంలోని రేకపల్లి, తోటపల్లి, శుద్ధ గూడెం, అన్నవరం, రెడ్డి గుంపు, ఉమ్మడివరం, గుర్రంపేట, నూతిగూడెం చిన్నమట్లపల్లి సున్నం వారి గూడెం గ్రామాలను ముంపులో కలపాలి 45.75 మీటర్ల కాంటూర్ పరిధిలోకి పరిమితం చేయకుండా, నిర్వాసిత గ్రామాలన్నింటికీ ఒకేసారి పూర్తిస్థాయి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. "మా మట్టి–మా నీరు–మా హక్కు" నినాదంతో చేపట్టనున్న ఈ మోటార్‌సైకిల్ యాత్ర అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు ఎటపాక మండలం కన్నాయిగూడెం నుంచి ప్రారంభమవుతుందని నాయకులు తెలిపారు. అక్టోబర్ 5న చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ యాత్రలో నిర్వాసితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సోయం చినబాబు, కారం సుందరయ్య, మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, పూనెం .ప్రదీప్ కుమార్, వడ్లది రమేష్, శ్రీరపు తాతబాబు, గుండుపూడి లక్ష్మణరావు, కమ్మిచిచ్చు సత్యనారాయణ, ప్రజానాట్య మండలి సిహెచ్. సుబ్బారావు, ఆత్మకూరి కాంతారావు, నాలారపు ప్రకాష్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల యాజమాన్య కమిటీ ( స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) ఎన్నికలను, మంగళవారం నిర్వహించనున్నట్లు వి.ఆర్.పురం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. బాబురావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్ఎంసి ఎన్నికలను సంబంధిత మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వ హించాలని మండల విద్యాశాఖ సూచించింది. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత నిబంధనల ప్రకారం నిర్వహించాలని కోరారు. ఎస్ఎంసి సభ్యుల సంఖ్య విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎస్ఎంసి సభ్యుల సంఖ్య నిర్ణయించబడుతుందనీ,100 మంది వరకు విద్యార్థులు12–15 మంది సభ్యులు,101–500 మంది విద్యార్థులు15–20 మంది సభ్యులు, 500 మందికి పైగా విద్యార్థులు 20--25 మంది సభ్యులు, ఎస్ ఎం సిలో 75 శాతం మంది తల్లిదండ్రులు/సంరక్షకుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి. మిగిలిన 25% సభ్యుల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యావేత్తలు/విషయ నిపుణులు/దాతలు/ఏ డబ్ల్యు డబ్ల్యు/ ఏ ఎస్ హెచ్ ఏ తదితరులకు మార్గదర్శకాల ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి అన్నారు.

**మహిళా ప్రాతినిధ్యం ఎస్ ఎం సిలో కనీసం 50 శాతం**

మహిళా ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలి. అలాగే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ( ఎస్ ఈ డి జి ఎస్), ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల ( సిడబ్ల్యుఎస్ఎన్) తల్లిదండ్రులు/సంరక్షకులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

**ఎన్నికల కోరం – 50 శాతం తప్పనిసరి**

ఎస్ఎం సి ఎన్నికల సమయంలో ఓటర్లుగా అర్హత కలిగిన తల్లిదండ్రులు/సంరక్షకుల్లో కనీసం 50 శాతం మంది హాజరు ఉండేలా చూడాలి. ఎన్నికల తేదీ, సమయం, విధానం తదితర వివరాలను అర్హులైన తల్లిదండ్రులు/ సంరక్షకులకు ముందుగానే తెలియజేయాలి



**ప్రధానోపాధ్యాయులు తీసుకోవాల్సిన చర్యలు**

ఎన్నికలకు ముందు తల్లిదండ్రులు/సంరక్షకులకు ఎన్నికల తేదీ, సమయం, విధానం గురించి సమాచారం ఇవ్వాలి, ఓటర్ల జాబితాను నిబంధనల ప్రకారం సిద్ధం చేసి ప్రదర్శించాలి, అభ్యంతరాలు ఉంటే స్వీకరించి, తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి, తల్లిదండ్రుల తగిన హాజరుకు అవసరమైన అవగాహన కల్పించాలి, మహిళా , ఎస్ ఇ డి జి , సి డబ్ల్యు ఎస్ ఎన్ ప్రాతినిధ్యాన్ని నిర్ధారించాలి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన రికార్డులు హాజరు, సమావేశ వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. ఎన్నికల అనంతరం ఎన్నికైన ఎస్ఎంసి సభ్యుల పూర్తి వివరాలను పాఠశాలలో ప్రముఖంగా ప్రదర్శించాలి, ఎస్ఎంసి సమావేశాలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ, సమావేశాల హాజరు, తీర్మానాలు, మినిట్స్ తదితర వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. ఎస్ఎంసి సమావేశాలకు కూడా కనీసం 50 శాతం కోరం ఉండేలా చూడాలి. ఎస్ఎంసి లు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, పాఠశాల పర్యవేక్షణలో తల్లిదండ్రులు, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం భాగస్వామ్యం మరింత బలోపేతం కావడానికి ఎస్ఎంసిలు దోహదపడతాయి. కావున వి.ఆర్.పురం మండలంలోని అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు/సంరక్షకులు ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియలో పూర్తి సహకారం అందించి, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించవలసిందిగా మండల విద్యాశాఖ కోరుతుంది అని ఎంఈఓ పేర్కొన్నారు.

## పాస్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్యే శిరీషాదేవి
- రంపచోడవరం ఎమ్మెల్యేను కలిసిన పోలవరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి–అడ్డతీగల




పోలవరం జిల్లాలోని పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హామీ ఇచ్చారు. సోమవారం పోలవరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ. ఎం. నిస్సికుమార్, ప్రధాన కార్యదర్శి రెవ. కె. జెకర్యా, కోశాధికారి రెవ. ఎం. విక్టర్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని పాస్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే శిరీషాదేవి సానుకూలంగా స్పందించారు. పాస్టర్ల సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫెలోషిప్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే స్పందన పట్ల పాస్టర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో 46,360 మంది లబ్ధిదారులకు రూ.19.41 కోట్ల విడుదల

- జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్
- అక్టోబర్ 1న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
- ఉదయం 6.30 గంటల నుంచే పంపిణీ
- సెప్టెంబర్ 30న నగదు ఉపసంహరణకు ఏర్పాట్లు
- జిల్లాలో 46,360 మంది లబ్ధిదారులకు రూ.19.41 కోట్ల విడుదల

ప్రజాభూమి ప్రతినిధి–రంపచోడవరం



పోలవరం జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను అక్టోబర్ 1వ తేదీన ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో మొత్తం 46,360 మంది పింఛను లబ్ధిదారులకు రూ.19,41,25,000 పింఛను మొత్తాన్ని అక్టోబర్ 1న పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రంపచోడవరం డివిజన్‌లోని 8 మండలాల్లో 28,432 మంది లబ్ధిదారులకు రూ.11,80,28,000, చింతూరు డివిజన్‌లోని 4 మండలాల్లో 17,928 మంది లబ్ధిదారులకు రూ.7,60,97,000 లను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేశారన్నారు.

**బ్యాంకు సమ్మె విరమణతో యథావిధిగా పంపిణీ**

బ్యాంకు సమ్మె విరమించడంతో పింఛన్ల పంపిణీ ప్రక్రియ యథావిధిగా అక్టోబర్ 1వ తేదీన కొనసాగుతుందని జేసీ తెలిపారు. పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదును సెప్టెంబర్ 30వ తేదీన ఉపసంహరించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నగదు కొరత లేకుండా అన్ని బ్యాంకు శాఖల్లో తగినంత నగదు అందుబాటులో ఉంచాలని బ్యాంకు అధికారులకు సూచనలు జారీ అయ్యాయని తెలిపారు.

**బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలి**

స్థానిక బ్యాంకు కంట్రోలర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్లతో సమన్వయం చేసుకుని సెప్టెంబర్ 30న నూటికి నూరు శాతం నగదు ఉపసంహరణ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగదు అవసరాలను సంబంధిత బ్యాంకు శాఖలకు ముందుగానే తెలియజేయాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సిబ్బందికి సూచించారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముం దస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జేసీ ప్రశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**మండలాల వారీగా పింఛన్ల వివరాలు**

అడ్డతీగల మండలంలో 5,114 మంది లబ్ధిదారులకు రూ.2,12,52,000, దేవీపట్నంలో 4,105 మందికి రూ.1,70,41,500, గూర్తేడులో 1,323 మందికి రూ.54,12,000, గంగవరంలో 3,736 మందికి రూ.1,57,17,500, మారేడుమిల్లిలో 1,855 మందికి రూ.77,08,000, రాజవొమ్మంగిలో 6,180 మందికి రూ.2,55,38,000, రంపచోడవరంలో 4,334 మందికి రూ.1,81,38,000, వై.రామవరంలో 1,785 మందికి రూ.72,21,000 పింఛను మొత్తాలు విడుదలయ్యాయి. చింతూరు మండలంలో 4,829 మందికి రూ.2,03,69,000, కూనవరంలో 3,752 మందికి రూ.1,60,51,500, వీఆర్ పురంలో 3,355 మందికి రూ.1,43,15,500, యటపాకలో 5,992 మందికి రూ.2,53,61,000

## ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి హెచ్చరిక

### అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ.. రహదారి భద్రతపై వాహనదారులకు సూచనలు



ప్రజా భూమి ప్రతినిధి–అడ్డతీగల

రాబోయే ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి హెచ్చరించారు. సోమవారం అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్టేషన్‌కు వచ్చిన ఆయనకు సీఐ గజేంద్రకుమార్, ఎస్సై బి. వినోద్, పోలీసు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గొడవలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. హైవేలపై ప్రయాణించే ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ గజేంద్రకుమార్, ఎస్సై బి. వినోద్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, సెప్టెంబర్ 29, 2026



# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 200 అర్జీలు




❖ ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి ❖ అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి ❖ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌లో జేసీ ఇలక్కియ.. అధికారులతో కలిసి ప్రజల నుంచి 200 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూకు సంబంధించి 67, పోలీసు శాఖకు 29, ఎంఏయూడీకు 22, సహకార శాఖకు 17, విద్యకు ఏడు, డీఆర్‌డీఏకు 7, పంచాయతీరాజ్ శాఖకు 6, వైద్య ఆరోగ్య శాఖకు 6, కాలుష్య నియంత్రణ మండలికి 5 అర్జీలు వచ్చాయి. ఇంటర్మీడియెట్ విద్య, ఉపాధికల్పనకు నాలుగు చొప్పున, విభిన్న ప్రతిభావంతులు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు మూడు చొప్పున, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, గృహ నిర్మాణం, మహిళా శిశు సంక్షేమం శాఖలకు రెండు చొప్పున అర్జీలు అందాయి. విద్యుత్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, వ్యవసాయం, బీసీ సంక్షేమం, దేవాదాయ, బ్యాంకింగ్ సేవలు, మెప్మా, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, పౌర సరఫరాలు, ఇరిగేషన్, సాంకేతికవిద్య, జాతీయ రహదారులు, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎసలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్యతో పాటు ప్రజల ఆశ, నమ్మకం ఉంటుందని పేర్కొన్నారు. అర్జీదారులతో అవసరమైన సందర్భాల్లో నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కారంలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: విక్కుర్తి

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

ఘంటశాల మండలం ఘంటశాల, శ్రీకాకుళం గ్రామాలకు చెందిన పలువురు మహిళలు సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలను విక్కుర్తి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్న విక్కుర్తి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం విక్కుర్తికి చిన్న మొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు.

## మచిలీపట్నంలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

### విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవగాహన



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : మచిలీపట్నంలోని పాండురంగ హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోక్‌నాథ్ దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా నులిపురుగుల నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ హిమబిందు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.జాయింట్ కలెక్టర్ నవీన్ మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులు నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, నీరసం, ఆకలి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీంతో పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, పాఠశాల హాజరు, చదువుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.నులిపురుగుల నివారణ మాత్రలను ఆరోగ్యశాఖ సూచించిన విధంగా తీసుకోవడం ద్వారా నులిపురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. ముఖ్యంగా పిల్లలు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం, శుభ్రమైన నీటిని తాగడం, కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగి తీసుకోవడం వంటి అలవాట్లను చిన్ననాటి నుంచే పెంపొందించుకోవాలని చెప్పారు.బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా నులిపురుగుల వ్యాప్తిని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీతో పాటు విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం కూడా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఆరోగ్యవంతమైన బాల్యం, పోషకాహార భద్రత కోసం ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## 1,34,307 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది



### 9.10.26 నాటికి ఫైనల్ ఎలక్ట్రోలీ రోల్ సిద్ధం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

SIR సంబంధించి కార్యక్రమం అమలులో భాగంగా 1,34,307 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి, విజయవాడలోని జిల్లా రోల్ అబ్జర్వర్‌గా మరియు డైరెక్టర్ బీసీ సంక్షేమ శాఖ డాక్టర్ A. మల్లికార్జున, జిల్లాకు సంబంధించిన SIR ప్రక్రిపై జిల్లా కలెక్టర్ నివేదించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్, డిఆర్ఓ కే మోహన్ కుమార్ పాల్గొన్నారు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,SIR కార్యక్రమం పటిష్టంగా అమలు చేయుచున్నామని తెలిపారు , అనహరులుగా 2489 ఓటర్లను(inel-igible) గుర్తించడం జరిగిందని వివరించారు,1,34,307 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది, క్షేత్రస్థాయిలో సంబంధిత బి ఎల్ వో లు సమగ్ర విచారణ జరిపి నోటీసులు జారీకు చేసి 1,31,818 మంది ఓటర్లను అర్హులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు,జిల్లాల ఫొటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం వేగవంత చేయుచున్నామని. ఫారం-6, 1566,ఫారం-7,110,ఫారం-8,859 మంది ఓటర్లు పెండింగ్ ఉన్నారు, ఈనెల 30 తేదీ లోపల పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సలహాలు , సూచనలు తీసుకొని SIR కార్యక్రమం అమలు చేయుచున్నామని వివరించారు, రాష్ట్రంలో SIR అమలలో చిత్తూరు జిల్లా మూడో స్థానంలో ఉన్నదనిజిల్లా రోల్ అబ్జర్వర్ మల్లికార్జున తెలిపారు. అనంతరం నగిరి, చిత్తూరు, కుప్పం, పలమనేరు ఆర్డీవోలతో సర్ కార్యక్రమం అమలపై సమీక్షించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వెంకట సునీల్,DPM మధుసూదన్, కలెక్టర్ ఎన్నికల ఎమ్మార్వో రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.




## మోపిదేవి సొసైటీలో అర్హులైన ప్రతి రైతుకి లోన్లు ఇస్తాం

❖ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి... ❖ మోపిదేవి పీఏసీఎస్‌లో ఘనంగా మహాజనసభ ❖ సొసైటీ అభివృద్ధికి రైతులంతా సహకరించాలి: చైర్‌పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు, రైతులకు అందుతున్న సేవలు, సొసైటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులతో చర్చించారు. మహాజనసభ సందర్భంగా ఇటీవల పదవి విరమణ పొందిన మోపిదేవి మాజీ ఎంపీపీ రావి దుర్గా వాణి రావి నాగేశ్వరరావు దంపతులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మెడ బలిమి మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ కొమ్ము పవన్‌కుమార్‌లను పీఏసీఎస్ చైర్‌పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అనంతరం చైర్‌పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన సహకార సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులందరూ సొసైటీ కార్యకలాపాల్లో భాగస్వాములై, పీఏసీఎస్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ నందు క్రాఫ్ లోన్లు మరియు రైతు నేస్తం లోన్లు ఎవరికైనా కావాలంటే సొసైటీ నందు సంప్రదించి రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. మీరు కట్టిన లోను డబ్బులకు సొసైటీ నందు కంప్యూటర్ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.నూకాలమ్మ తల్లి చెరువు గట్టు వద్ద గోడౌన్ ను త్వరలోనే రైతులకు ఉపయోగపడే విధంగా అధికారులతో మాట్లాడి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. రైతులు ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకుని యూరియా డిఏపి తీసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఎకరానికి అంతకుముందు ఇచ్చిన దానికంటే అదనంగా ఒక కట్ట యూరియా అదనంగా ఇస్తుందని రైతులుకు తెలిపారు.మహాజనసభలో సంఘ సభ్యులు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొని పీఏసీఎస్ అభివృద్ధికి తమ సూచనలు అందించారు. కార్యక్రమం అనంతరం సన్మానితులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఆడిటర్ నాగమల్లేశ్వరరావు సంఘం డైరెక్టర్లు కొలుసు శ్రీనివాసరావు కారుమూరి ప్రసాదు సొసైటీ సెక్రటరీ ఉప్పల రమేష్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు పాలకేంద్రం ప్రెసిడెంట్ రావి లక్ష్మణరావు మాజీ సొసైటీ అధ్యక్షులు కామిశెట్టి సురేష్ బాబు గొరిపర్తి జగన్ మోహన్ రావు మాజీ ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, కామిశెట్టి శ్రీనివాసరావు, కంఠంనేని కుటుంబరావు, బందలపాటి సుబ్బారావు, జొన్నలగడ్డ రాము, గద్దె శ్రీహరి, కొల్లి మురళి, మెరుగు సురేష్ సంఘం సభ్యులు రైతులు గ్రామస్తులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.





## మంగినపూడి బీచ్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

### సముద్ర తీర పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన మంత్రి కొల్లు రవీంద్ర

కృష్ణా, మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి :

మచిలీపట్నంలో'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మంగినపూడి బీచ్ తీరంలో నిర్వహించిన 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సముద్ర తీరంలో పారిశుధ్య పనులను పరిశీలించి, స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పర్యాటకులు, స్థానికులు బీచ్‌లకు వచ్చే సమయంలో ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఆహార వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేయకుండా నిర్దేశిత చెత్త బుట్టల్లోనే వేయాలని సూచించారు.సముద్రంలోకి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు చేరడం వల్ల సముద్ర జీవరాశులకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలవకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తీర ప్రాంత పరిశుభ్రతతో పర్యావరణ పరిరక్షణతో పాటు మంగినపూడి వంటి పర్యాటక ప్రాంతాల అందం కూడా పెరుగుతుందని అన్నారు.సముద్ర తీర పరిశుభ్రతను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ప్రజలు, మత్స్యకారులు, వ్యాపారులు, పర్యాటకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తే తీర ప్రాంతాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.బీచ్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తీర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను వేరు చేసి సేకరించడం, పర్యాటకులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన సముద్ర తీరమే ఆరోగ్యకరమైన పర్యావరణానికి, పర్యాటక అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.





## రూ.1.60 కోట్లతో ఎస్సీ సామాజిక భవనాలు

### అనకాపల్లి 110, 112 డివిజన్లలో ఘనంగా భూమిపూజ

ప్రజాభూమి ప్రతినిధి, అనకాపల్లి:

పట్టణంలో ఎస్సీ సామాజిక వర్గ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 110, 112 డివిజన్లలో (పాత 82, 83 వార్డులు) సుమారు రూ.1.60 కోట్లకు పైగా నిధులతో నిర్మించనున్న ఎస్సీ సామాజిక భవనాలకు సోమవారం కూటమి నాయకులు ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఏఎంసీ కాలనీ, శ్రీరాంనగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, పెద్దరెల్లి వీధి తదితర ప్రాంతాల్లో ఈ సామాజిక భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. ఎస్సీ సామాజిక వర్గ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు నేటితో తెరపడిందని నాయకులు పేర్కొన్నారు.అనకాపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరయ్యాయని నాయకులు తెలిపారు. భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, భూమిపూజ కార్యక్రమం నిర్వహించడంపై స్థానిక ప్రజలు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథులుగా జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ కే. చక్రవర్తి, జీవీఎంసీ డీఈ గోపాల కృష్ణ, ఏపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు, 83వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ బొద్దపు ప్రసాద్, 82వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ పోలరపు త్రినాథ్, 83వ డివిజన్ జనసేన ఇన్‌చార్జ్ మంగ ఈశ్వర్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బర్నికాన రాంబాబు, వైశ్య సంఘం అధ్యక్షుడు సురే సతీష్, టీడీపీ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి) పాల్గొన్నారు.అలాగే జనసేన నాయకులు ముప్పన లింగేశ్వరరావు, దొడ్డి రాము, కోయిలాడ గణేష్, డివిజన్ల బీజేపీ నాయకులు నర్సింగ్ యాదవ్, పూడా రమేష్, ఒరుగంటి నాగమణి, బానుమతి, కొణతాల గణేష్, బొమ్మల దేవి, నీలాపు పండు, సత్యవతి, వినోద్ కుమార్, వాసు, త్రినాథ్, మణికంఠ, ఫణీంద్ర, ప్రసాద్, సంతోష్, ఉమా మహేష్, వర్మ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జీవీఎంసీ ఏఈలు కుమార్, అరుణ్ కుమార్, పురుషోత్తం తదితర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## దేవాలయాలు, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

-శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు. ఆగిరిపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.10 కోట్లతో కాటేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఆలయానికి ఘాట్ రహదారి పనులు కొనసాగుతున్నాయని, రూ.50 లక్షలతో బీటీ రహదారి పనులను వర్చువల్‌గా ప్రారంభించినట్లు తెలిపారు. నూగొండపల్లి రహదారికి రూ.95 లక్షలు, యాదవుల బజారు నుంచి శోభనాపురం వరకు రహదారికి రూ.50 లక్షలతో పనులు చేపట్టామని పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధితో ఆలయానికి భక్తుల రాక పెరిగి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. నూజివీడు పట్టణ అభివృద్ధికి రూ.35 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.150 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఈ కమల్ కిషోర్, ఏ ఈ వాసుదేవరావు, కాంట్రాక్టర్ తుమ్మల వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈవో సిహెచ్ సాయి, ఎవ్రవఎంవశ్రీజవం అసిస్టెంట్లు దుర్గాప్రసాద్, శంకర్, మదుపల్లి గోపాల్, మాదల బుజ్జి, యండూరు ప్రణీత్, మాదల సత్య కుమార్, ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంత కృష్ణ తదితరులు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దళితుల మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి: బీఎస్పీ ధర్నా



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

కలెక్టరేట్ వద్ద బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 27 మంది దళితుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా బీఎస్పీ ఏలూరు జిల్లా డీఎస్పీ అధ్యక్షులు సిర్ర భరత్ మాట్లాడుతూ,దళితుల మాన,ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వ హయాంలో దళితులపై కుల వివక్ష జరుగుతోందని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నులుని నలిమేద్దాం..... ఆరోగ్యాన్ని కాపాడుదాం

విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు.. పరిశుభ్రతపై వైద్యుల అవగాహన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, నీరసం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటి నివారణకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యులు సూచించారు. సోమవారం ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేశారు. అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆగిరిపల్లి వైద్యులు డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, ఈదర వైద్యులు డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్, డాక్టర్ సాయి సుధ, సగ్గూరు వైద్యులు డాక్టర్ మంజుల దేవి, డాక్టర్ సంధ్య ప్రియతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకానికి రెండు మూగజీవులు బలి..



**చాట్రాయి మండల రిపోర్టర్ చంద్రశేఖర్**

చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో కల్లేపల్లి వెంకటేశ్వరరావు (పుల్లయ్య) భద్రాచలం వారి తోటలో పుల్లయ్య అనే వ్యక్తి కాపలాదారుడుగా ఉంటున్నాడు తను అప్పు చేసుకుని కొన్న రెండు గేదెలు కొనుక్కొని ఆ తోటలో మేపుకుంటున్నాడు.విధి రాతను ఎవరో తప్పించలేరు అనే విధంగా తాను కొనుక్కున్న రెండు గేదలు కరెంట్ షాక్ గురై చనిపోవడంతో పుల్లయ్య అతను కుటుంబ సభ్యులు ఆ గేదల దగ్గర రోధిస్తుంటే అక్కడ ఉన్న జనం కన్నీరు మున్నేరయ్యారు.పుల్లయ్యకు విద్యుత్ శాఖ వారు తగిన న్యాయం చేయాలని పర్వతాపురం ప్రజలు కోరుచున్నారు

# సీ ఇ సీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి!

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**



నూజివీడు డివిజన్ ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఓట్లు దొంగ సిఇసి జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని పార్టీ మండల కార్యదర్శి బక్కయ్య డిమాండ్ చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాల కాలంలో రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన వ్యవస్థలపై అతి దుర్మార్గంగా వ్యవహరిస్తూ పోరాడి కష్టపడి సాధించుకున్న ఓటు హక్కును సిఇసి జ్ఞానేశ్ కుమార్ బిజెపి మోడీ అమిత్ షాతో కుమ్మక్కై రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ ఓట్లు చోరీకి పాల్పడుతుందని, సిఇసి జ్ఞానేశ్ కుమార్కు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉండగా ముందుగానే బిజెపి ఏజెంట్గా ఐపీఎస్సీ చేసి సీఈసీ పదవిని పొందడం జరిగింది .ప్రజలకు అందుబాటులో ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కాపాడి వ్యవహరించాల్సిన జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీ చేసి రాజద్రొహానికి పాల్పడుతున్నారు. బిజెపి మోడీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహులుగా ప్రజల హృదయాల్లో మిగిలిపోయే తరణం త్వరలోనే ఉందని ప్రజలకు గుర్తిస్తున్నారని గట్టిగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బిజెపి మోడీ సర్కార్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రాంజీ పథకంతో కూలీలకు పూర్తిగా పని కల్పించడంలో తీవ్రంగావిఫలమైందన్నారు. విద్యార్థులపై దాడులు చేసి,విద్యా వ్యవస్థల నిర్వీర్యం చేస్తుంది అన్నారు. రైతులకు మూడు వేల మూడు వ్యవసాయ నల్ల చట్టాలతో వ్యవసాయాన్ని తగా చేసిందన్నారు. నాలుగు లేబర్ కోట్లతో కార్మిక వర్గాన్ని కుదరలు చేసిందన్నారు. మోడీ భజన లోనే కూటమి ప్రభుత్వం కూనరెల్లుతూ కూలిపోయే దశకు చేరుకుందన్నారు. ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి ప్రభుత్వాలను త్వరలోనే శంకర్గిరి మాన్యాలకు తరలించి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. నవంబర్ 21, 22 తేదీలలో జార్ఖండ్ గిరిడీలో అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం తొమ్మిదో జాతీయ మహాసభలు జయప్రద చేయాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ రమణక్కపేట గ్రామంలో సాగు భూములను పరిశీలన చేసి పట్టాలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె భవాని దారా బేబీ శాలిని నందిపాము రాణి ఆముదాల వజ్రం వేముల సంటి ఆముదాల సురేష్ చిత్రాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి ఎం.ముక్కంటి

**ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.**

పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను నిర్దేశించిన సమయంలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి ఎం. ముక్కంటి చెప్పారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ద్వారా అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమానికి జిల్లా స్థాయీ అధికారులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టరులు ఎల్.దేవకీదేవి, భాస్కరరావు, వి.వి.ఎస్. శర్మ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్ ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ముక్కంటి మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా లబ్ధిదారులు సంతృప్తిని దృష్టిలో ఉంచుకుని, నాణ్యమైన పరిష్కారం అందించాల్సిన బాధ్యత అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి అర్జీని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి నిర్ణీత గడువులోపుగా పూర్తిస్థాయి చెయ్యాలని, పరిష్కారం చేయటంలో కాలయాపన చేయవద్దన్నారు.



లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యమూల కారణాలను తెలుసుకుని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలు మళ్ళీ అదే సమస్యతో అర్జీలు పెట్టాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**


శోభనాచల గట్టుపై కొలువైన స్వయంభు బ్రహ్మసూత్ర సహిత దుర్గాపార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి సోమవారం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం నిర్వహించారు. పంచామృత, ఫలరసాభిషేకం, స్నపన, అలంకరణ, సహస్రనామార్చన తదితర పూజలను ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్. సాయి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## పల్లెపండుగ-3.0ను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.**

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనా, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పల్లెపండుగ-3.0 కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులకు సూచించారు. జిల్లాలో పల్లెపండుగ-3.0 సెప్టెంబరు 29 నుండి



వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా పల్లెపండుగ-3.0లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, రహదారి సౌకర్యం లేని ఆవాసాలకు కనెక్టివిటీ కల్పించే పనులకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. చేపట్టిన అన్ని పనులను అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, ప్రజలకు పూర్తి సంతృప్తి కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేపట్టే పనులను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

### ప్రగడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి చింతలపూడి.**

రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు వెన్నెముక వంటివని, గ్రామాల్లోని ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు, రాయితీలు చేరేలా





సొసైటీలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని అధికారులను, పాలకవర్గాన్ని ఆదేశించారు. అలాగే అర్హులైన రైతులందరికీ రుణాలు మంజూరు చేసి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ స్థాయిలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సొసైటీ అభివృద్ధి ప్రణాళికలు, వార్షిక ఆదాయ-వ్యయాల నివేదికలు, రైతులకు అందించాల్సిన సేవలపై సమగ్రంగా చర్చించారు. రైతులు తమ పంటలకు సంబంధించి ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ముత్తా రెడ్డి , సొసైటీ అధ్యక్షులు తాళ్లూరి చిన్నా బాబు ,డైరెక్టర్లు, సహకార శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి లోకేష్ దృష్టికి నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలు.

### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**

పోలవరం నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో సుదీర్ఘంగా చర్చించినట్లు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని బొరగం శ్రీనివాసులు సోమవారం లోకేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో నియోజకవర్గంలోని పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధి, నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతుల గురించి లోకేష్ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. వైద్య రంగం అభివృద్ధిలో భాగంగా పోలవరం, బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రాలు, దొరమామిడి, కోయిదా, వేలేరుపాడు, కొంద్రుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెరుగుదలకు తోడ్పాటు నందించవలసిందిగా కోరినట్లు చెప్పారు. బుట్టాయగూడెంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు సంబంధించి సత్వర చర్యలకు అభ్యర్థించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల విషయంగా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై వివరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ



అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించి,సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చినట్లు బొరగం తెలిపారు.

## రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం.





**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ ,తెలుగు విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం తో పాటు జాషువా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రస్తుతం ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో పర్యాటక రంగం ప్రముఖ స్థానంలో ఉన్నదని తెలియజేశారు. అంతేకాకుండా వివిధ ప్రాంతాల్ని పర్యవేక్షించడం వల్ల విద్యార్థుల్లో మానసిక వికాసంతో పాటు విజ్ఞానం, పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జాషువా దళిత జాతి ఉద్ధరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులని, విశ్వనరుడు జాషువాని తెలియజేశారు. హిస్టరీ విభాగాధిపతి డాక్టర్ బొత్స నాగరాజు టూరిజం అన్నది విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులను పర్యాటక రంగం వైపు ఉపాధి పొందే విధంగా తీర్చి దిద్దడంలో ముఖ్యస్థానంలో ఉందని పర్యాటక రంగ విషయాల్ని, పర్యాటకం అంటే ఏంటి ,దాని తోపాటు ఇతర సంస్థలు ఏమేమి ఆధారపడి ఉన్నాయి అన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

## రావులపాలెంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

### సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మహోత్సవ కార్యక్రమం.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా రావులపాలెంలో అంగన్వాడీ ఉత్సవం సోమవారం పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఏ. గజలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ కె. చంద్రకళ ఆధ్వర్యంలో రావులపాలెం ఇందిరాకాలనీ, నెహ్రూ వీధి, 5వ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టగా, చిన్నారులతో పాటు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావులపాలెం బాలికల పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ కోట సోమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు సామూహిక సీమంతాలు, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తూ తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ



కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను అభినందిస్తూ అంగన్వాడీ టీచర్ కొమ్మర జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను గుర్తించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పడాల బులికొండారెడ్డి, వడ్లమూడి రామారావు, మండల మహిళా పోలీస్ సఫియా, కె. సులోచన, ఎల్‌ఏఎంపీ కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ, సీబీఆర్ కోఆర్డినేటర్ బి. మహిమారావు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రేపు విద్యార్థులకు స్వచ్ఛతపై పోటీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ' - 'స్వచ్ఛత సంపద' ఎగ్జిబిషన్, విద్యార్థులకు వ్యాసరచన, ఆర్ట్ క్రాఫ్ట్, చిత్రలేఖన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 30వ తేదీన ఈ పోటీలను 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛత సే సంపద' (చెత్త నుంచి సంపద సృష్టి) పేరిట హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షతన ఒక ప్రత్యేక ఎగ్జిబిషన్, పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రజలందరూ, పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూడు విభాగాలలో వ్యాస రచన, చిత్రలేఖనం, వ్యర్థాలు, చెత్త నుంచి అద్భుతమైన కళాకృతులను తయారు చేయడం (ఆర్ట్ టు క్రాఫ్ట్) వంటి పోటీలు ఉంటాయన్నారు. ఆయా పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు గంగులయ్య (మెప్మా సి.ఎం.ఎం) 7901610286, నాగేంద్ర మెప్మా కమ్యూనిటీ కోఆర్డినేటర్ 9493538323 ల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కమిషనర్ వివరించారు.

# బొందలవాడలో ఉలవల పంపిణీ

**రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం : అలం వెంకట నరసానాయుడు**



ప్రజా భూమి నార్పల

మండల పరిధిలోని బొందలవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అలం వెంకట నరసానాయుడు పాల్గొని లబ్ధిదారులకు ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ ఉలవలు పశుసంవర్ధక అవసరాలతో పాటు వ్యవసాయ రంగంలోనూ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, పశుగ్రాసం తదితర సదుపాయాలను అందించడం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ రైతుల పక్షపాతి పార్టీగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వాతంత్ర్య సమరంలో అతి చిన్న వయసులోని ఉరి తీయబడ్డ సర్దార్ భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం అందరూ ఐకమత్యంతో కృషి చేద్దామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి పురస్కరించుకొని సోమవారం విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటితరం యువతకు భగత్ సింగ్ ఆశయాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం నాయకులుత "నవభారత పౌరులమైన మేము దేశ ప్రజలందరి ఓటు హక్కును కాపాడేందుకు పోరాడుతామని, భగత్‌సింగ్ జయంతి సందర్భంగా అమరవీరుల సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు నడుం బిగించి ఉద్యమిస్తాము. ఇందుకోసం అవసరమైన త్యాగాలకు సిద్ధపడతాం, దేశంలో ప్రజాస్వామ్య హక్కులను హరించేందుకు, ప్రజల ఓటు హక్కును తొలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతిఘటిస్తాం. ఓటు హక్కు పరిరక్షణలో ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించే చర్యలను సహించం. దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు శాయశక్తులా కృషి చేస్తాం, దేశ ప్రజలతో చేయి చేయి కలిపి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ముందుకు సాగుతామని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గాలి బద్రీనాథ్, కృష్ణ, నందకిషోర్, దేవా, సునీల్, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు. కాగా హిందూపురం రూరల్ మండల పరిధిలోని కే.బసవన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. దేశం కోసం భగత్ సింగ్ చేసిన సేవలు, త్యాగం, బాల్యం, పోరాటం గుర్తు చేసుకొని ఘన నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.రాజ శేఖర్ రెడ్డి, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్ 2026 లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్

## - డి ఎం హెచ్ ఓ డాక్టర్ యుగంధర్

ప్రజా భూమి, కడప సిటీ :

వైయస్సార్ కడప జిల్లాలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ 30-09-2026న క్రిటికల్ కేర్ బ్లాక్, జి జి హెచ్ క్యాంపస్ లో నిర్వహించనున్నట్లు జి ల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి ధికారి డాక్టర్ యుగంధర్ తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ 30.09.2026 వ తేదీన ఉదయం 7:00 గంట ల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతు శీదని ఆయన తెలిపారు.ప్ర జలకు ఒకే ప్రదేశంలో సమగ్ర ఆరోగ్య సేవలు అందించడ మే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సాధారణ వైద్య సేవలు, వివిధ ప్రత్యేక వైద్య విభాగ ల సంప్రదింపులు, గర్భవతు లకు,చిన్నారులకు, మహిళ లకు ఆరోగ్య పరీక్షలు, అసం క్రమిత వ్యాధులస్క్రీనింగ్,టీ బి పర్యవేక్షణ,లక్షణాలు ఉ న్న వారిని గుర్తించి అవసర మైన పరీక్షలు,చికిత్స, పోష కాహార సలహాలు తదుపరి వైద్య సేవలకు అనుసంధాన శీ చేయనున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్య సేవలపై కూడా ప్రజలకు అవగాహన, ఆరోగ్యకరమైన జీవన శైలి, ఆరోగ్యకరమైన కార్యక్రమా లను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుక వడంతో పాటు అవసరమైన వైద్య సేవలు,ఉచిత మందు ల పంపిణీ,రెఫరల్ సేవలను పొందే అవకాశం ఉంటుంద ని ఆయన తెలిపారు. జిల్లా లోని ప్రజలు ఈ హెల్త్ క్యాం ప్‌ను సద్వినియోగం చేసుకో వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యుగం దర్ కోరారు.

# కొనసాగుతున్న వీఆర్ఏల దీక్షలు

## -న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు దీక్షలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఏళ్ల తరబడి వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నైట్ వాచ్ మెన్ లేకుండా వీఆర్ఏలతో రాత్రి వేళల్లో విధులు నిర్వహించించడాన్ని నిలిపివేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ భూ రికార్డుల నిర్వహణ, సాగు లెక్కల సేకరణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర విధుల్లో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో పెంచిన వేతనాలే కొనసాగుతున్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అప్పటివరకు తమ దీక్షలు కొనసాగిస్తామని వీఆర్ఏలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం కల్పించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

నింకంపల్లి రోడ్డు జ్యుడీషియల్ లేఅవుట్ నుంచి బాలయేసు కళాశాల, విద్యానగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారికి తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక ప్రజలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. నూతన వార్డు నంబరు 34 పరిధిలోని సప్తగిరి కళాశాల వెనుక భాగంలో ఉన్న ఈ రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రహదారికి సరైన సౌకర్యం లేకపోవడంతో నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో రహదారి మొత్తం బురదమయంగా మారడంతోపాటు వర్షపు నీరు నిలిచిపోతుండటంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందన్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు బురదలోనే నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను తరలించే ఆటోలు, పాఠశాల బస్సులు సైతం వర్షాకాలంలో కాలనీలోకి రావడానికి ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు సైతం రాకపోకలు సాగించడం కష్టంగా మారుతోందన్నారు. నింకంపల్లి--జ్యుడీషియల్ లేఅవుట్ పరిధిలోని రహదారిని సంబంధిత అధికారులు పరిశీలించి, సీసీ రోడ్డు లేదా అవసరమైన శాశ్వత రహదారి నిర్మాణ పనులకు మంజూరు కల్పించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, వర్షాకాలంలో విద్యార్థులు, పాఠశాల వాహనాలు, స్థానిక ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్లీనరీ సమావేశాలకు తరలిన సిపిఐ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కడపలో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు హాజరయ్యేందుకు హిందూపురం నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు కడపకు బయలుదేరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు కె. రామకృష్ణ, పల్లా వెంకట్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. దీంతో హిందూపురం నుంచి కడపకు బయలుదేరిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, డి. దాదాపీర్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్‌భాష, సిపిఐ హిందూపురం కార్యవర్గ సభ్యులు సమీవుల్లా, గంగాధర్, రామాంజనప్ప, లక్ష్మీనారాయణ, లింగప్ప, మంజు, సాబీరా, జ్యోతి తదితరులు ఉన్నారు.

# రాజీవ్ నగర్ కాలనీ వాసుల ఇళ్ల కూల్చివేత నిలిపివేయాలి - వైఎస్ మనోహర్ రెడ్డి

## నష్టపరిహారం, ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చే వరకు చర్యలు వద్దు - ఆర్డీవోకు వినతి



ప్రజాభూమి, పులివెందుల

ముద్దనూరు-కొడికొండ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పులివెందులలోని రాజీవ్ నగర్ కాలనీ వాసులు నివాసాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వైఎస్ మనోహర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు కేటాయించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోడ్డు విస్తరణ అధికారులు ఇళ్లు తొలగించేందుకు యత్నించడంతో కాలనీ వాసులు విషయాన్ని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణలతో కలిసి ఆర్డీవోను కలిసి పరిస్థితిని వివరించారు. బాధితులకు పరిహారం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే వరకు కూల్చివేతలు చేపట్టవద్దని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి కూల్చివేతలు ఉండవని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు, మాజీ కౌన్సిలర్ నాగరాజు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీల లెక్కింపులో భారీ తేడా..

**-సమగ్ర విచారణ జరిపించి ఎన్ఐఆర్ జాబితాలో పొరపాట్లు సరిదిద్దాలి**

**-తహసీల్దార్ కార్యాలయంలో బంజారా సేవా సంఘం వినతి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘ పరిధిలో ఎస్టీల ఓట్ల ... దీనిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయ... డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహ... ఫిర్యాదుల కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మై... నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ... జరిగిన మున్సిపల్ ఎన్నికల అధికారిక ఓటరు జాబి... పరిధిలో 2,800 మందికి పైగా ఎస్టీ ఓటర్లు ఉన్న... ఎస్ఐఆర్ తుది నివేదికలో ఎస్టీ ఓటర్ల సంఖ్య కేవ... నాలుగేళ్లలో జనాభా పెరగాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా ఎస్టీల సంఖ్య భారీగా తగ్గినట్లు నమోదవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రస్తుతం తమ అంచనా ప్రకారం హిందూపురం పట్టణ పరిధిలో 3,500 మందికి పైగా ఎస్టీ ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరగకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఎస్టీ కుటుంబాల పేర్లు ఓటరు జాబితాలో నమోదు కాకుండా పోయాయని ఆరోపించారు. దీనివల్ల తమ సామాజిక వర్గానికి ఎన్నికల్లో ప్రాతినిధ్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలోనూ తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ అంశంపై స్పందించి, సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎస్ఐఆర్ నమోదులో దొర్లిన పొరపాట్లను సరిదిద్ది, అర్హులైన ఎస్టీ కుటుంబాల పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసి తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు రవి నాయక్, చరణ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

## డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి యుగంధర్




ప్రజా భూమి, కడప సిటీ :

సోమవారం కడప డి ఎం హెచ్ ఓకార్యాలయం నందు ప్రపంచ 28 9 20 26 రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించు కొని రేబిస్ దినోత్సవం 2026 పోస్టర్ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి యు గంధర్ ఘనంగా ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో జి ల్లా సర్వే లెన్స్ అధికారి డా క్టర్ వెంకట చంద్రారెడ్డి,ఇతర వైద్యులు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ స శీదర్భంగా ఆయన మాట్లాడుతూ కలిసి ఉంటే మరిం త బలం అనే నినాదంతో రేబిస్ వ్యాధిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి ని పిలుపునిచ్చారు. కుక్క కాటుకు గురైనప్పుడు వెంట నే తగిన వైద్య సహాయం పో శీదడం ద్వారా రేబిస్ బాది న పడకుండా ప్రాణాలను కా పాడుకోవచ్చని డాక్టర్ యు గేందర్ స్పష్టం చేశారు.

# అగడూరులో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

## మహిళా భద్రతపై అవగాహన





ప్రజా భూమి తొండూరు:

వైఎస్సార్ కడప జిల్లా తొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అగడూరు గ్రామంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు తొండూరు ఎస్ఐ శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో పర్యటించి విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో పోలీసులు మమేకమై మహిళల భద్రత, సాధికారతపై అవగాహన కల్పించారు. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని, ఆపద సమయంలో పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి గొడవలు, వివాదాలకు తావివ్వకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు సూచించారు.

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం షాపులకు బహిరంగ వేలం

**- 8 షాపు గదులను లీజుకు ఇచ్చేందుకు సెప్టెంబర్ 30న వేలం**



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని 8 షాపు గదులను లీజుకు ఇచ్చేందుకు సెప్టెంబర్ 30న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కడప సుభాష్ తెలిపారు. సెప్టెంబర్ 30న ఉదయం 10 గంటల నుంచి దేవదాయ శాఖ అధికారులు, దేవస్థానం పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ, పాలకమండలి సభ్యుల సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల టెండర్దారులు రూ.1,00,000 డిపాజిట్ మొత్తాన్ని నగదు లేదా డీడీ రూపంలో చెల్లించి పాల్గొనాలని కోరారు. పాపాగ్ని నదీ తీరంలోని ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తులకు ప్రతిరోజూ ఉదయం 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు స్వామివారి దర్శనానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి శనివారం, పండుగ రోజుల్లో ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అనంతరం సాయంత్రం యథావిధిగా దర్శన సౌకర్యం ఉంటుందని తెలిపారు. భక్తులందరూ నిర్ణీత సమయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ వృషభాచలేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు కోరారు.

# వైఎస్ మనోహర్ రెడ్డి చొరవతో పెద్దరంగాపురంలో తీరనున్న తాగునీటి కష్టాలు

**బోరు మోటార్ విద్యుదీకరణ పనులను పరిశీలించిన మనోహర్ రెడ్డి**




ప్రజాభూమి, పులివెందుల

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులను గుర్తించి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సొంత నిధులతో బోరు మోటార్ మరమ్మతు చేయించిన విషయం తెలిసిందే. సోమవారం గ్రామంలో మరో బోరు మోటారు విద్యుదీకరణ పనులను మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, విద్యార్థి విభాగ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మరో బోరు మోటారు ద్వారా త్వరలో తాగునీరు అందుబాటులోకి వస్తుందని, దీంతో గ్రామంలో నీటి కష్టాలు తీరుతాయన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, సరఫరా సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా దశలవారీగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పులివెందులలో అనుమానాస్పదంగా మహిళ మృతి

**భర్తపై అనుమానాలు - పరారీలో ఉన్నట్లు పోలీసుల వెల్లడి**



ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని చౌడమ్మ వీధిలో ఈశ్వరమ్మ (35) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇంట్లో స్లాబ్ కడ్డీకి ఉరి వేసుకున్న స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు, లింగాల మండలం తాతిరెడ్డిపల్లెకు చెందిన రవిశంకర్ రెడ్డితో పదేళ్ల క్రితం వివాహమైంది. సంతానం లేకపోవడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని సమాచారం. ఆదివారం రాత్రి ఈశ్వరమ్మ ఉరి వేసుకున్న స్థితిలో మృతి చెందగా, ఘటన సమయంలో భర్త ఇంట్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన అనంతరం భర్త పరారీలో ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. ఎస్సై సుభహాన్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.